www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
03 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:351

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## తెలంగాణకు మరోసారి ప్రధాని

- నిజామాబాద్ సభలో పాల్గొననున్న మోడీ
- పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం
- ఇందూర్ వేదికగా మరిన్నికొత్త ప్రాజెక్టులు ప్రకటించే అవకాశం
- సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నేతలు

..మిగతా 2 లో



# కాంగ్రెస్ కు ఓటేస్తే రైతుల జీవితం అంధకారమే

మూడు గంటల కరెంటే దిక్కవుతుంది

ఏడాదికి ఒకరు చొప్పున ఐదుగురు ముఖ్యమంత్రులు

ఆకాశం నుండి పాతాళం దాకా కుంభకోణాలు గ్యారెంటీ

కేసీఆర్ ఆదేశాలతో 1300 కోట్లతో నల్లగొండ అభివృద్ధి

ప్రధాని మోడీ చెప్పేవన్నీ అబద్ధాలే.. 15 లక్షలు ఇచ్చాడా?

సూర్యాపేటలో ఐటీ హబ్‌ను ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

**నల్గొండ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రైతుల జీవితం అంధకారం అవుతుందని, మూడు గంటల కరెంటే దిక్కవుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. సూర్యాపేటలో ఐటీ హబ్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. సీల్డ్ కవర్ సీఎంలా ఏడాదికి ఒకరు చొప్పున ఐదుగురు ముఖ్యమంత్రులు మారుతారని చెప్పారు. ఆకాశం నుండి పాతాళం దాకా కుంభకోణాలు గ్యారెంటీ అన్నారు. దత్తత తీసుకున్న నల్గొండ రూపురేఖలు ఏడాదిలో మార్చాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని మంత్రి కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ ఆదేశాలతో తాము పట్టణంలో పాదయాత్ర చేసి.. సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేశామన్నారు. కోతల రాయుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి చేయలేని అభివృద్ధి పనులను ఎమ్మెల్యేగా భూపాల్ రెడ్డి చేసి చూపించారని మంత్రి కేటీఆర్ అన్నారు. పూటకో మాట మాట్లాడే కోమటిరెడ్డి మాటలను ఎవరూ పట్టించుకోవద్దన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.1300 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నల్లగొండ జిల్లాను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ప్రతి పౌరుడికి రూ.15 లక్షలు ఇస్తామని చెప్పిన మోదీ ఇచ్చారా..? అని ప్రశ్నించారు. చాలామంది ఎన్నికల సమయంలో వస్తుంటారని, వారి మాటలు విని ప్రజలు మోసపోవద్దని కోరారు. నల్లగొండ టౌన్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మరో రూ.700 కోట్ల నిధులతో నల్గొండ మున్సిపాలిటీలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ వెంట మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,

..మిగతా 2 లో



# పవర్ పక్కా

బీఆర్ఎస్‌కు 25 సీట్లు దాటవు.. అన్ డిసైడ్‌లో 19% ఓట్లు

కాంగ్రెస్‌కే మెజారిటీ ఓటు షేర్

కాంగ్రెస్ వేవ్‌ను ఆపడం ఎవరి తరం కాదు

బీఆర్ఎస్ కంటే బీసీలకు మేమే ఎక్కువ సీట్లిస్తం

త్వరలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కీలక నేతల చేరిక

మీడియా చిట్‌చాట్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్‌కు 25 సీట్లు దాటే చాన్స్ లేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 19% ఓట్లు అన్ డిసైడ్‌లో ఉన్నాయని, ఇందులో మెజారిటీ ఓటు షేర్ కాంగ్రెస్‌కే వస్తుందని ధీమ వ్యక్తంచేశారు. కాంగ్రెస్ వేవ్‌ను ఆపడం ఎవరి తరం కాదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని స్పష్టం చేశారు.

ఇవాళ ఆయన మీడియా చిట్ చాట్ లో మాట్లాడారు. భయంతో ఉచిత సిలిండర్లు, సన్న బియ్యం రేషన్, రైతులకు పెన్షన్ లాంటి హామీలు ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధం అవుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ పనైపోయిందని, ప్రభుత్వంలో ఉన్న పార్టీ ఎన్నికల ముందు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో బీసీ ఆశావాహుల కోసం పీసీసీగా తాను కొట్లాడుతానని చెప్పారు. సర్వేలో ఓసీల కంటే బీసీలకు రెండు శాతం విజయ అవకాశాలు తక్కువగా ఉన్నా.. బీసీలకే టిక్కెట్ ఇస్తామని తెలిపారు. తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీసీలు అడగడంలో తప్పులేదన్న ఆయన.. బీఆర్ఎస్ బీసీలకు ఇచ్చిన సీట్ల కంటే తాము ఎక్కువ ఇస్తామని చెప్పారు.

టిక్కెట్‌ల ప్రకటన సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీ తర్వాతే ఉంటుందన్నారు. టిక్కెట్‌ల ప్రకటన నాటికి చాలా మంది బీజేపీ, బీఆర్ఎస్ నేతల చేరిక ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ పార్టీలోకి వస్తున్నారంటేనే కాంగ్రెస్ బలం ఏంటో తెలిసిపోతుందని పేర్కొన్నారు.



## శివశంకర్ ఛైర్మన్‌గా పీఆర్సీ నియామకం

- ఆరు నెలల్లోపు కమిటీ నివేదిక ఇవ్వాలని ఆదేశం
- ఉద్యోగులకు 5 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటన
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్,విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నూతన వేతన సవరణ సంఘాన్ని (పీఆర్సీ) ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎన్ శివశంకర్ ఛైర్మన్‌గా పీఆర్సీని ఏర్పాటు చేశారు. సభ్యుడిగా మరో విశ్రాంత అధికారి బి.రామయ్యను నియమించారు. ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి ఆరు నెలల్లోపు కమిటీ నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. అప్పటివరకూ ఉద్యోగులకు 5 శాతం 'మధ్యంతర భృతి' (ఐఆర్) ఇవ్వాలని నిర్ణయించింది.



## కరోనా వ్యాక్సిన్ సృష్టికర్తలకు నోబెల్ పురస్కారం


- డా.కాటలిన్ కరికో, డా.డ్రూ వీస్‌మన్‌ల పరిశోధనలకు గుర్తింపు
- ఎమ్ఆర్ఎన్ఏ వ్యాక్సిన్ల అభివృద్ధిలో వీరిది కీలక పాత్ర
- పురస్కారంతోపాటు రూ.8.35 కోట్ల నగదు పారితోషికం

## తెలుగు రాష్ట్రాల్లో NIA 62 చోట్ల సోదాలు

**హైదరాబాద్,విశాలభారతి:** తెలుగు రాష్ట్రాల్లో 62 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు చేసింది. ఏపీ, తెలంగాణలోని పౌరహక్కుల నేతలు, అమరబంధు మిత్రుల సంఘం నాయకుల ఇళ్లలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు సంఘాలతో సంబంధాల కేసులో ఈ సోదాలు చేశారు. సోదాలకు సంబంధించిన వివరాలతో ఎన్ఐఏ ప్రకటన విడుదల చేసింది. ముచింగిపట్టు మావోయిస్టు కేసులో భాగంగా తనిఖీలు చేసినట్లు పేర్కొంది. ఒకరిని అరెస్టు చేయగా.. ఆయుధాలు, నగదు, విప్లవ సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను స్వాధీనం




..మిగతా 2 లో



# కాంగ్రెస్‌కు 'మైనంపల్లి' ఎఫెక్ట్

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ రాజీనామా

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రిజైన్ లెటర్

మైనంపల్లి హనుమంతురావు చేరికతో తీవ్ర అసంతృప్తి

కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిందని ఆవేదన

ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను ఉల్లంఘిస్తూ మైనంపల్లి ఫ్యామిలీకి టికెట్లా?

త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం

**హైదరాబాద్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. చేరికలు, డిక్లరేషన్లతో ఎన్నికల రేసులో దూసుకుపోతున్న కాంగ్రెస్‌కు ఆ పార్టీ నేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ నందికంటి శ్రీధర్ షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన రాజీనామా చేశారు. ఈ మేరకు రిజైన్ లెటర్‌ను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. బీఆర్ఎస్ మాజీ నేత, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు కాంగ్రెస్‌లో చేరికతో అసంతృప్తికి గురై పార్టీకి రాజీనామా చేసినట్లు లేఖలో తెలిపారు.

కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు పెట్టి, నియోజకవర్గంలో పార్టీని లేకుండా చేయాలని చూసిన వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడమే కాకుండా.. వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ తనకు వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి అసెంబ్లీ టిక్కెట్ వస్తుందని ఆశించిచానని.. కానీ టికెట్ దక్కే అవకాశం లేకపోవడంతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను ఉల్లంఘిస్తూ మైనంపల్లి ఫ్యామిలీకి మెదక్, మల్కాజిగిరి టికెట్లు ఇస్తున్నారని.. ఇది అన్యాయమని ఆయన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. కాగా, శ్రీధర్ పార్టీకి రాజీనామా చేయడం ఎన్నికల వేళ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పిన నందికంటి శ్రీధర్.. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.



## కేసీఆర్ నమ్మకం.. కాంగ్రెస్ నయవంచన

- గంగిరెద్దుల్లా మెదక్ మీదకు డబ్బు సంచులతో వస్తుండ్రు
- సోనియాగాంధీని తిట్టినోడే ఈరోజు అధ్యక్షుడై పొగుడుతుండు
- రామాయంపేట సభలో మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్,విశాలభారతి:** మెదక్ నియోజకవర్గం మీద కన్నేసిన కొంతమంది పైసలు ఉన్నాయని, పెద్ద పెద్ద కార్లు ఉన్నాయని పైసల సంచులు వేసుకొని మెదక్ మీద సంక్రాంతి పండుగకు గంగిరెద్దులు వచ్చినట్టు వస్తున్నారని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సోనియాగాంధీని బలిదేవత అని, కాంగ్రెస్ పార్టీని అవినీతి పార్టీ అని తిట్టిన రేవంత్ రెడ్డి ఈరోజు కాంగ్రెస్ అభివృద్ధి గురించి మాట్లాడుతుండని విమర్శించారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ తోపాటు డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్ రావు మాట్లాడారు. రామాయంపేట నియోజకవర్గం కేంద్రంగా ఉండేది. అది పోగొట్టింది కాంగ్రెస్ పార్టీ. రామాయంపేటలో డిగ్రీ కళాశాల లేక ఎంతోమంది విద్యార్థులు

..మిగతా 2 లో



# కాంగ్రెస్ కు ఓటెస్తే రైతుల జీవితం అంధకారమే

మొదటిపేజీ తరువాయి

ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

**దేశంలోనే తొలి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ప్రారంభం**

హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డులో హెచ్ఎండీఏ నిర్మించిన సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ను తెలంగాణ మంత్రి కేటీఆర్ ఈ సాయంత్రం ప్రారంభించారు. హెల్త్ వే కార్యాచరణలో భాగంగా 23 కిలోమీటర్ల మేర ఈ సైక్లింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేశారు. ఇది దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్. అవుటర్ రింగ్ రోడ్డుపై నార్సింగిగండిపేట మార్గంలో 4.25 మీటర్ల వెడల్పుతో మూడు లేన్లలో దీన్ని నిర్మించారు. ఈ ట్రాక్ నిర్మాణానికి రూ.100 కోట్ల వ్యయం చేశారు. ఈ ట్రాక్ పై సోలార్ రూఫ్ ఉండడం వల్ల ఇది సూర్యరశ్మిని ఉపయోగించుకుని 16 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. ట్రాక్ పొడవునా కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. ట్రాక్ మధ్యలో ఫుడ్ కోర్టులు, రెస్ట్ రూమ్స్, తాగునీటి సదుపాయాలు, సైకిల్ రిపేర్ షాపులు, కిరాయికి సైకిళ్లు ఇచ్చే స్టోర్లు కూడా ఏర్పాటు చేశారు. ట్రాక్ పొడవునా పూల మొక్కలు కనువిందు చేస్తాయి.



# కరోనా వ్యాక్సిన్ సృష్టికర్తలకు నోబెల్ పురస్కారం

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** కరోనా వ్యాక్సిన్ సృష్టికర్తలకు నోబెల్ పురస్కారం లభించింది. వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు డా.కాటలిన్ కరికో, డా.డ్రూ వీస్‌మన్‌లకు 2023 సంవత్సరానికి నోబెల్ బహుమతిని ప్రకటించారు. కరోనా వైరస్‌ను అరికట్టే క్రమంలో వ్యాక్సిన్ల తయారీలో మెసెంజర్ ఆర్ఎన్ఏను అభివృద్ధి చేసినందుకు వీరికి ఈ అత్యున్నత పురస్కారం లభించింది. హంగేరీకి చెందిన డా.కాటలిన్ కారికో, అమెరికాకు చెందిన డా.డ్రూ వీస్‌మన్‌లు కరోనా కట్టడిలో చేసిన పరిశోధన ఎమ్ఆర్ఎన్ఏ వ్యాక్సిన్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని న్యూక్లియో సైడ్ బేస్ మాడిఫికేషన్లకు సంబంధించిన ఆవిష్కరణలకు గాను వీరికి ఈ ఏడాది వైద్య శాస్త్రంలో నోబెల్ స్వీడన్ స్టాక్‌హోంలోని నోబెల్ కమిటీ ప్రకటించింది. మంగళవారం ఫిజిక్స్, బుధవారం కెమిస్ట్రీ, గురువారం అత్యంత ప్రాచుర్యం పొందిన సాహిత్య విభాగం శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి, అక్టోబర్ 9న ఆర్థిక రంగంలో నోబెల్ అవార్డు గ్రహీతల వివరాలను ప్రకటించనున్నారు. అయితే ఈసారి నోబెల్ పురస్కారాన్ని అందుకునే గ్రహీతలకు భారత కరెన్సీ ప్రకారం రూ.7.58 కోట్లుగా ఉన్న పారితోషికాన్ని పెంచి రూ.8.35 కోట్లు బహుకరించనున్నారు.

# కేసీఆర్ నమ్మకం.. కాంగ్రెస్ నయవంచన

మొదటిపేజీ తరువాయి

చదువు ఆపేసిన పరిస్థితి ఉండేది. ఈరోజు డిగ్రీ కాలేజ్ ఇక్కడ ప్రారంభించుకున్నాం ఇకనుండి డిగ్రీ చదవాలంటే మెదక్కో కామారెడ్డికో పోయే అవసరం లేదన్నారు. ఓట్లు ఐపోయినాక ఎవరు కనిపీయరని తెలిపారు. మెదక్ లో పద్మ దేవేందర్ రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పాలన అంటే కాలిపోయిన మోటర్లు, కాలిపోయిన ట్రాన్స్ఫారాలు. రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. పదేండ్ల కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలనపైన చర్చ చేస్తా అంటున్నాడని మండిపడ్డారు. సోనియాగాంధీని బలిదేవత అని కాంగ్రెస్ పార్టీని అవినీతి పార్టీ అని తిట్టిన రేవంత్ రెడ్డి ఈరోజు కాంగ్రెస్ అభివృద్ధి గురించి మాట్లాడుతాడా. టిడిపి పార్టీ నుంచి కాంగ్రెస్ పాలన పైన పోరాటం చేసిన రేవంత్ రెడ్డి. ఆనాడు మాట్లాడిన మాట నిజమా, ఈనాడు కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్న మాట నిజమా. రేవంత్ రెడ్డి ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఓట్ల కోసం దిగజారే ఊసరవెల్లి. కేసీఆర్ నమ్మకం అయితే కాంగ్రెస్ నయవంచన అని పేర్కొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో NIA 62 చోట్ల సోదాలు

మొదటిపేజీ తరువాయి

చేసుకున్నట్లు వెల్లడించింది. 'తెలుగు రాష్ట్రాల్లో 62 చోట్ల తనిఖీలు చేశాం. ఏపీలోని సత్యసాయి జిల్లాకు చెందిన ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకుడు చంద్ర నర్సింహులును అరెస్టు చేశాం. తుపాకీ, 14 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నాం. కడపలో రూ.13 లక్షల నగదు, మావోయిస్టు సాహిత్యం స్వాధీనం చేసుకున్నాం. ఏపీలో 53 చోట్ల, తెలంగాణలో 9 చోట్ల సోదాలు నిర్వహించాం. గుంటూరు, విజయవాడ, రాజమహేంద్రవరం, ప్రకాశం, ఏలూరు, విశాఖ, విజయనగరం, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కర్నూల్‌లో సోదాలు జరిగాయి. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, హనుమకొండ, ఆదిలాబాద్‌లో జిల్లాల్లో సోదాలు చేశాం. సీఎల్‌సీ, ఏబీఎంసీ, సీఎంఎస్, కేఎన్‌పీఎస్, పీడీఎం, పీకేఎస్, పీకేఎం, ఆర్‌డబ్ల్యూఏ, హెచ్ఆర్ఎఫ్, సీఆర్‌పీపీ, ఐఏపీఎల్ నాయకుల ఇళ్లల్లో సోదాలు జరిపాం. మావోయిస్టు అనుబంధ సంఘాల నాయకులు మవోయిస్టులకు సహకరిస్తున్నట్లు ఆధారాలున్నాయి'' అని ఎన్ఐఏ ప్రకటనలో వెల్లడించింది.

# ఖాదీ ఫర్... నేషన్, ఫ్యాషన్..







- ఖాదీ యాత్రను ప్రారంభించిన కేవీఐసి రాష్ట్ర డైరెక్టర్ డా .మనోజ్ లంక.

**విశాల భారతి, హైదరాబాద్:**

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (KVIC) అధ్వర్యంలో ఖాదీ మహోత్సవం 2023 రాష్ట్ర సంచాలకులు మనోజ్ లంక ప్రారంభించారు. సందర్భంగా డా .మనోజ్ లంక మాట్లాడుతూ ఖాదీని జాతీయతకు చిహ్నంగా నేటి తరం యువత ఫ్యాషన్ గా స్వీకరించాలని విద్యార్థులను కోరారు. భారత స్వాతంత్ర్య పోరాటానికి పర్యాయపదంగా ఖాదీ ఉండేదన్నారు. గ్రామీణ కళాకారులకు మద్దతు ఇచ్చే సుస్థిరమైన పర్యావరణ అనుకూలమైన వస్త్రాలను ధరించాలన్నారు. దేశం కోసం ఖాదీ, ఫ్యాషన్ కోసం ఖాదీ నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కేవీఐసి, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అద్వర్యంలో ఖాదీ మహోత్సవాలు అక్టోబర్ 31వరకు జరుగుతాయన్నారు. ఖాదీ ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేవీఐసి సర్టిఫైడ్ ఖాదీ సేల్స్ అవుట్ లెట్ ద్వారా 40% వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నామని పేర్కొన్నారు. అక్టోబరు నెలాఖరు వరకు మినీ, మైక్రో లెవల్ ఎగ్జిబిషన్లు కూడా నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, ఖాదీ అమ్మకాలను పెంచి స్వావలంబన భారతానికి దోహదపడాలని కేవీఐసి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ మనోజ్ లంక కోరారు. అనంతరం లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల సహకారంతో ఖాదీ వస్త్రధారణను ప్రోత్సహించే "ఖాదీ యాత్ర"ను నిర్వహించారు. లయోలా అకాడమీలో ఏర్పాటు చేసిన గాంధీ ఫోటో ఎగ్జిబిషన్ వీక్షించారు. లయోలా అకాడమీ వైస్ ప్రిన్సిపాల్, ఫాదర్ అరుల్ జోతి స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ఖాదీ యాత్రను రాష్ట్ర డైరెక్టర్, లయోలా అకాడమీ వైస్ ప్రినిసిపాల్ జెండా ఊపి యాత్రని ప్రారంభించారు. లయోలా అకాడమీ నుంచి కొంపల్లిలోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు 2 కిలోమీటర్ల మేర ఖాదీ యాత్ర సాగింది. ఈ యాత్ర కార్యక్రమం గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ ఆయన ఆదర్శాల నిబద్ధతను చాటి చెప్పారు. ఖాదీ యాత్రలో విద్యార్థులు, ఖాదీ ఫర్ నేషన్ ,ఖాదీ ఫర్ ఫాషన్ ,లోకల్ ఫర్ వోకల్, ఆత్మ నిర్భర్ భారత్ నినాదాలతో యాత్రను కొనసాగించారు. అనంతరం కొంపల్లి చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర డైరెక్టర్ డా .మనోజ్ లంక, వైస్ ప్రిన్సిపాల్, స్వతంత్ర సమరయోదులు, విద్యార్థులు నివాళులర్పించారు.

అనంతరం ఈ కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధులని సత్కరించారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్, తెలంగాణ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ గాంధీ స్మారక నిధితో కలిసి గాంధీ జ్ఞాన మందిరం, సుల్తాన్ బజార్, కోటి, హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన చరఖా స్పిన్నింగ్ యొక్క ప్రత్యక్ష ప్రదర్శన, మినీ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు మరియు పౌరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధులు వున్నాం వెంకటేశ్వర్లు, కొండవీటి రాధాకృష్ణ, లయోలా అకాడమీ వైస్ ప్రిన్సిపాల్ అరుణ్ జాటి, ఖాదీ సంస్థల ఆర్టిసన్స్, విద్యార్థులు ,యువత ,పౌరులు మరియు అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణకు మరోసారి ప్రధాని

-హైదరాబాద్,విశాలభారతి:

ప్రధాని మోడీ మంగళవారం తెలంగాణలో మరోసారి పర్యటించనున్నారు. నిజామాబాద్ జిల్లా టూర్ కు వస్తున్న ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. అక్టోబర్ 1న పాలమూరు బహిరంగ సభలో మోడీ పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రకటన చేసిన నేపథ్యంలో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నిజామాబాద్ సభలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు ప్రకటించే అవకాశం ఉందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అయితే ఇందూర్ ప్రజా ఆశీర్వాద సభ అని తొలుత మీటింగ్ కు పేరు పెట్టిన బీజేపీ తర్వాత పేరును మోడీ కృతజ్ఞత సభగా మార్చింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జరుగున్న మీటింగ్ దృష్ట్యా బీజేపీ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రజలు భారీగా తరలివచ్చేలా ప్లాన్ చేస్తోంది.

**షెడ్యూల్ ఇలా..**

- మధ్యాహ్నం 2.10 గంటలకు బీదర్ ఎయిర్ పోర్ట్ కు మోడీ చేరుకుంటారు.
- మధ్యాహ్నం 2.55 గంటలకు బీదర్ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ కు చేరుకుంటారు.
- మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.35 వరకు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. 3.45 నుంచి 4.45 వరకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.
- 4.55 గంటలకు నిజామాబాద్ నుంచి బయలు దేరి 5.45కు బీదర్ ఎయిర్ పోర్ట్ కు మోడీ చేరుకోనున్నారు. అనంతరం అక్కడి నుంచి తిరిగి ప్రయాణం కానున్నారు.



# కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినా మాదే అధికారం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- వచ్చే ఎన్నికల్లో బీసీలకు 60-70 స్థానాలు కేటాయిస్తాం

**విశాల భారతి, హైదరాబాద్:** వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్,కొడుకు కేటీఆర్,అల్లుడు హరీష్ రావు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జహీరాబాద్,మహబూబ్ నగర్, దేవరకొండ నియోజకవర్గాల నుంచీ బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తమ పార్టీలకు రాజీనామా చేసి 2,500 మందికి పైగా బీఎస్పీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడి,ఫామ్ హౌస్ కు పరిమితం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లీ నుంచి బీజేపి అభ్యర్థిగా పోటీ చేసిన గోపీని పార్టీ నుంచి బలవంతంగా బయటకు గెంటివేశారని అన్నారు. సూర్యాపేటలో వట్టే జానయ్యను చంపేందుకు మంత్రి జగదీశ్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సూర్యాపేటలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆరోపించారు.వట్టే జానయ్య సతీమణి రేణుకను సూర్యాపేటలో డా.బి. అర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమలవేయకుండా పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనతో పోలీసులు బీఎస్పీ కార్యకర్తలను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ లు ఇద్దరూ బాధ్యులేనన్న ఆయన టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను తొలగిస్తూ కేసీఆర్ మంత్రివర్గ తీర్మానం చేసి గవర్నర్, రాష్ట్రపతి కార్యాలయాలకు పంపాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మనువాద పార్టీలకు స్థానం లేదని అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ మద్దతు లేకుండా తెలంగాణలో ఏ పార్టీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని జోస్యం చెప్పారు.మాన్యశ్రీ కాన్షీరాం స్ఫూర్తితో బీఎస్పీ తెలంగాణలో అధికారంలోకి రావాలని, అందుకోసం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని కోరారు. కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పంపే వరకూ బీఎస్పీ పోరాడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దుకాణాన్ని బొందబెట్టాలన్నారు.రాష్ట్రంలో వాడ వాడల బహుజనవాదాన్ని వినిపించాలని కోరారు.ఈ సందర్భంగా పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గా జంగం గోపీ, మహబూనగర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ గా స్వప్న శ్రీనివాస్ లను నియమించారు.



# గాంధీజీ చిరస్మరణీయుడు

- కాంగ్రెస్‌పార్టీ ఇబ్రహీంపట్నం నేత మర్రి నిరంజన్‌రెడ్డి



**విశాలభారతి, హైదరాబాద్:** గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్‌నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరి గూడ చౌరస్తాలో టీపీసీసీ మెంబర్ , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీనియర్‌నేత మర్రి నిరంజన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింస మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అన్నారు. జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. అనంతరం శేరిగూడలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీమ్స్ గురించి వివరించారు. ఈ సారి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని తెలిపారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్లపల్లి వెంకట్ రెడ్డి, రాఘవులు, రజనీకాంత్ గౌడ్, టేకుల కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , చేనమోని యాదగిరి, భూపతి గల్ల రాజు, గౌస్ పాషా, పెద్ది గారి శ్రీకాంత్, సొప్పరి రవికుమార్ (టోని), కప్పరి రాజు, గోపాల్, నవీన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, వంశీ నాయక్, శ్రావణ్, జిత్తు, అనుదీప్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టు దుర్మార్గం

- ఓటమి భయంతోనే వైసీపీ కుట్రలు
- ప్రజాగ్రహంలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం
- టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**విశాల భారతి, హైదరాబాద్:** '24 గంటలు అహర్నిశలు రాష్ట్రం కోసం.. దేశం కోసం, నిరంతరం పాటు పడుతున్న నాయకుడిని అరెస్ట్ చేయడం దుర్మార్గం. విజన్ 2047 తో దేశాభివృద్ధి కోసం కష్టపడే దేశ నాయకుడు చంద్రబాబు' అని టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా..గాంధీ జయంతి సందర్భంగా.. రాజమండ్రి జైలులో చంద్రబాబు, రాజమండ్రి లో నారా భువనేశ్వరి, ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ "సత్యమేవ జయతే" పేరుతో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షలకు సంఘీభావంగా.. టీటీడీపీ కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు..చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ.. సోమవారం ఎన్టీఆర్ భవన్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భగా కాసాని మాట్లాడుతూ..చంద్రబాబు, నారా లోకేష్ ప్రజలలోకి వెళ్లి పాదయాత్ర, సభలు నిర్వహిస్తుంటే లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా రావడాన్ని తట్టుకోలేని సైకో జగన్ ఈ అక్రమ అరెస్టు చేశారు అన్నారు. ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి మాట్లాడుతూ...చంద్రబాబుకు సంఘీభావంగా చేస్తున్న అందరి ప్రార్థనలు వృధాకావు.చంద్రబాబు అజేయుడుగా విజయంతో బయటకు వస్తారు. ఆయన రాక కోసం మనమందరం ఎదురు చూస్తున్నాం అన్నారు. నందమూరి వసుంధర మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ జయంతి రోజున ఈ దీక్షను చేస్తున్నాం. న్యాయం గెలిచి తీరుతుందని నమ్ముతున్నాం అన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ,అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేసిన ఎన్టీఆర్, చంద్రబాబులు తెలుగుదేశం పార్టీని బ్రతికించుకు న్నరని తెలిపారు.





# గాంధీజీ జయంతి సందర్భంగా భువనగిరిలో బైక్‌ర్యాలీ

**జాతిపిత విగ్రహానికి ఘన నివాళి అర్పించిన రామాంజనేయ గౌడ్**

**భువనగిరి టౌన్, విశాల భారతి :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గాంధీ పార్క్ వరకు కొనసాగి గాంధీ గారి విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పట్టణంలోని అంబేద్కర్ బాబు జగ్జీవన్ గార్ల విగ్రహాలకు పూలమాల సమర్పణ చేసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలోని పార్టీ కార్యాలయం వరకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు వెళ్లాలని తుక్కుగూడ విజయభేరి బహిరంగ సభలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తీసుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపు కోసం కట్టుబడి అందరం పనిచేయాలని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు చూపిన అహింస సిద్ధాంతంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని కాంగ్రెస్ పార్టీ సముద్రం అని చిన్న కాలువలు పిల్ల కాలువలు చెరువులు, కుంటలు, నదులు అన్ని సముద్రంలో కలవాల్సిందేనని భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి కూడా గత 30 40 సంవత్సరాల నుండి ఎంతోమంది నాయకులు వస్తూ పోతూ ఉన్నారని వ్యక్తిగత లాభాల కోసం పార్టీని వీడి పార్టీపై ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పై తీవ్రమైన విమర్శలు చేసి క్షమాపణలు చెప్పకుండా మళ్ళీ గ్రూపులు ప్రోత్సహిస్తూ పార్టీలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోమని కార్యకర్తలే పార్టీకి వెన్నుముకలని కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసిన ఏ నాయకుడు బతికి బట్ట కట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి కసుబ శ్రీనివాసరావు,జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ విభాగం అధ్యక్షులు గోద రాహుల్ గౌడ్, దర్గాయి హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోద శ్రీనివాస్ గౌడ్, నాయకులు పోటోల శ్యామ్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, పడిగెల ప్రదీప్, జిట్టా మల్లారెడ్డి,చిన్నం శ్రీనివాస్ పులిగిల్ల బాలయ్య, నుంచూ నాగయ్య,సిరికొండ శివకుమార్, గుమిడెల్లి రమేష్,ఎండీ అమానతుల. శీలం క్రాంతి రెడ్డి, సాల్వేరు ఉపేందర్ వడిచర్ల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లిలో మహాత్మా గాంధీ కి ఘన నివాళులు



**మఠంపల్లి , విశాల భారతి :** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాబు ఆదేశాల మేరకు ఉపాధ్యక్షులు దేనుమకొండ పృథ్వీరాజు ప్రెస్ క్లబ్ లో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ మాత్మ గాంధీ ఆనాడు స్వేచ్ఛ సమానత్వం అనే రెండు చక్రాల పైన భారతావనికి స్వాతంత్రాన్ని తెచ్చి ఎంతోమంది భారతీయులకు విముక్తి కల్పించారన్నారు. ఈనాడు మనం చేసే నివాళులు ఆయన ఆనాడు చేసిన త్యాగంతో పోలిస్తే తక్కువేనన్నారు .నాటి తరాలు నేటి తరాలు భావితరాలు కూడా మహాత్మ గాంధీ కి ఎంతో రుణపడి ఉన్నామని ఆయన యొక్క కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గోలి లచ్చిరెడ్డి. కోశాధికారి కర్నాటి తరుణ్ రెడ్డి. సూర్యాపేట టైం రిపోర్టర్ వీరబాబు మరియు సూర్యపేట టైమ్స్ బ్యూరో ఆంజనేయులు విశాల భారతి రిపోర్టర్ కరుణాకర్ గమనం రిపోర్టర్ ఆవుల సైదులు ముచ్చట రిపోర్టర్ నంద్యాల సాగర్ రెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షం తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిట్యాల, విశాలభారతి :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) 25వ వార్షికోత్సవ ఆవిర్భావ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు కెవిపిఎస్ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంగా 1998 లో కెవిపిఎస్ ఏర్పడిందని అన్నారు. దళితులంతా సంఘటితమై విశాల ఐక్యతతో హక్కులను సాధించాలనే లక్ష్యంతో, ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా ప్రభుత్వాలచే కొట్లాడి జీవోలు సాధించిన ఘనత కెవిపిఎస్ ఉన్నదని నగేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం రాజు, మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు నర్సింహా , సిరిపంగి యాదయ్య, జిట్ట స్వామి, గుడిసె లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.



# గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు కేటాయింపు హర్షణీయం

**తొర్రూర్, విశాల భారతి :** ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు వేదికగా జరిగిన బహిరంగసభలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను సఫలం చేస్తూ ములుగు లో గిరిజన యూనివర్సిటీ మరియు నిజామాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపీ గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ ఆధ్వర్యంలో మోడీ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని గిరిజన యూనివర్సిటీ, మరియు పసుపు బోర్డు మంజూరీ చేయడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ ప్రజల ఇలవేల్పు , ఆరాధ్య దైవం అయిన సమ్మక్కసారక్కల పుణ్యస్థలం లో మోడీ గారు గిరిజనుల అభివృద్ధి, అభ్యున్నతికై 900కోట్లతో గిరిజన యూనివర్సిటీ మంజూరీ చేయడం జరిగింది అని,దీనితో గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనువుగా ఉంటుంది అని తెలిపారు.తెలంగాణ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోడీ గారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశంలోనే పసుపు ఎక్కువగా పండించే రైతులు అధికంగా ఉన్న నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ లతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పసుపు రైతుల చిర కాల స్వప్నాన్ని మోడీ గారు అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరీ చేసి సాకారం చేశారని తెలిపారు.అంతర్జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ రెండు కార్యక్రమాలతో తెలంగాణ ప్రజల్లో మోడీ గారి పట్ల మరింత అభిమానం, గౌరవం పెరిగింది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు తెలంగాణ సంక్షేమం కోసం ఎలాంటి వివక్ష లేకుండా కృషి చేస్తూ అధిక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ ఆదుకుంటుంటే రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబం మాత్రం మోడీ గారి పై విషం చిమ్ముతూ విద్వేషాన్ని ఎగదోస్తూ రాజకీయ పబ్బం గడుపు తున్నారు అని తెలిపారు.ప్రదాని మోడీ గారు ప్రజలు,రైతులు,గిరిజనులు,మహిళలు,యువత, విద్యార్థులు మద్దతుగా నిలిచి తెలంగాణ కు మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు 15 వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్, జలగం రవి, గట్ల భరత్,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, కొండ యాకన్న, గుండా సురేష్, శ్రీరాం, వరుణ్,మధు, హరీష్, గణేష్, సురేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో ఘనంగా గాంధీ జయంతి

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞానం ప్రతిష్టన్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో ట్రినీటి విద్యాలయాల సంస్థ సహకారంతో 154వ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీజ్ఞన్ ప్రతిష్టన్ చైర్మన్ శ్రీ గున్నా రాజేందర్ రెడ్డి విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ స్వాతంత్రం తీసుకురావడం ప్రధాన భూమిక వహించడమే కాకుండా దేశ ప్రజల కొరకు ఒక శాస్త్రవేత్తలా ఆ రోజున రాబోయే వెయ్యి సంవత్సరాల ప్రజలు ఎలా బతకాలో విద్య వైద్య వ్యవసాయం పరిశ్రమ గురించి తన యొక్క విధానాన్ని తెలియజేశారు గాంధీ చూపిన మార్గంలోను ఈ సమాజం నడవాలని గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు యానాల ప్రభాకర్ రెడ్డి కేవీపీ కృష్ణారావు వెన్ రెడ్డి సంధ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ అధ్యక్షులు బుజ్జిని మంజుల ప్రధాన కార్యదర్శి యానాల రాధిక రెడ్డి పోలోజు శ్రీలత బొబ్బలి సంధ్య వనం మమత పేరపల్లి పుష్ప గోశిక శ్రీవిద్య శ్రీలత నీరజ జ్యోతి ఝాన్సీ ట్రినిటీ విద్యాలయాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లి లో గాంధీజీ జయంతి వేడుకలు

**నివాళి అర్పించిన జిల్లా న్యాయ సేవా సమితి సెక్రటరీ దీప్తి**



**నార్కట్‌పల్లి, విశాల భారతి:** నార్కట్ పల్లి లోని అనాధ వృద్ధాశ్రమంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వృద్ధులకు హెల్త్ చెకప్ చేసి పండ్లు పంపిణి చేశారు. న్యాయ చట్టాలపై , సీనియర్ సిటిజన్ చట్టాలపై వృద్దులకు అవగహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్రటరీ దీప్తి గారితో పాటు ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టర్లు రామకృష్ణ లావణ్య సి హెచ్ ఓ శ్రీరాములు ల్యాబ్ టెక్నీషియన్ సూపర్వైజర్ మరియు నార్కట్పల్లి మండలం,నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి వాలంటీర్లు షబ్బీర్ హుస్సేన్ ఎ శ్రీశైలం చారి పులిజాల రమేష్ అరుణ జ్యోతి కే శ్రీకాంత్,మహమ్మద్ యండి , మరియు ఆశ్రమ నిర్వాకులు కృష్ణ, ఆశా వర్కర్లు నాగలక్ష్మి ,నజరా, సంధ్య ఏం నిర్మల సిహెచ్ కిషోర్ పాల్గొన్నారు.



# పాలకుర్తిలో గంటా రవీందర్ బర్త్‌డే వేడుకలు

**పాలకుర్తి , విశాల భారతి:** జాతిపిత మహాత్మ గాంధి జయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు నేటి తరం గాంధీ మార్గంలో ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు అందించే మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ డైనమిక్ ఆఫీసర్ గంటా రవీందర్ సార్ జన్మ దిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం రోగులకు పండ్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రధాన ఉపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య బాబయ్య యూత్ సభ్యులు సోము హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైఎస్సార్టీపీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**పాలేరు, విశాల భారతి:** పాలేరు నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ నందు వైయస్సార్ తెలంగాణ పార్టీ ప్రజాభవన్ లో సోమవారం నాడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమము నిర్వహించడం జరిగిది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినాయకురాలు వైయస్ షర్మిల రెడ్డి పాలేరు నియోజకవర్గం వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, కూసుమంచి మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైవి రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బత్తిని యాలాద్రి, బానోతు ఉపేందర్, అన్న బత్తుల కృష్ణ ,నేలకొండపల్లి మండలం బీసీ నాయకులు బోయిన ఉపేందర్, వెంకన్న, రవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మోతెలో ఘనంగా గాంధీ జయంతి

**మోతె, విశాల భారతి:** మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామపంచాయతీలో సోమవారం ఘనంగా గాంధీ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసినటువంటి సేవ ఈ దేశ పౌరులుగా మనము ఎన్నటికీ మరువనిదని అన్నారు. మహాత్ముని మార్గంలో హింసను వదిలి అహింస మార్గంలో మనం అనేక సమస్యలను పరిష్కరించి సమసమాజాన్ని స్థాపించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొడకండ్ల నర్సిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఉబ్బపల్లి ఉప్పమ్మరామచంద్రు, పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి, రేషన్ డీలర్ రామిరెడ్డి , అంగన్వాడి టీచర్ గోవిందమ్మ , నాగిరెడ్డి, వెంకన్న, శీను, వీరయ్య, వెంకటేష్, పారిశుద్ధ కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశ స్వాతంత్ర్యోద్యమ దివిటీ గాంధీజీ

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞానం ప్రతిష్టన్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో ట్రినీటి విద్యాలయాల సంస్థ సహకారంతో 154వ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీజ్ఞన్ ప్రతిష్టన్ చైర్మన్ శ్రీ గున్నా రాజేందర్ రెడ్డి విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ స్వాతంత్రం తీసుకురావడం ప్రధాన భూమిక వహించడమే కాకుండా దేశ ప్రజల కొరకు ఒక శాస్త్రవేత్తలా ఆ రోజున రాబోయే వెయ్యి సంవత్సరాల ప్రజలు ఎలా బతకాలో విద్య వైద్య వ్యవసాయం పరిశ్రమ గురించి తన యొక్క విధానాన్ని తెలియజేశారు గాంధీ చూపిన మార్గంలోను ఈ సమాజం నడవాలని గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు యానాల ప్రభాకర్ రెడ్డి కేవీపీ కృష్ణారావు వెన్ రెడ్డి సంధ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ అధ్యక్షులు బుజ్జిని మంజుల ప్రధాన కార్యదర్శి యానాల రాధిక రెడ్డి పోలోజు శ్రీలత బొబ్బలి సంధ్య వనం మమత పేరపల్లి పుష్ప గోశిక శ్రీవిద్య శ్రీలత నీరజ జ్యోతి ఝాన్సీ ట్రినిటీ విద్యాలయాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి

**పాలకుర్తి, విశాల భారతి:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ లేగ రామ్మోహన్ రెడ్డి కమ్మగాని శ్రీకాంత్ లు గ్రామపంచాయతీ వద్దగల గాంధీ గ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ గాంధీ తాత జీవితం ఆదర్శనీయమని అహింస మార్గాన భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన ఘనత మహాత్మా గాంధీది అని అన్నారు ఈ కార్యక్రమంలో శివరాజ్ యాదవ్ కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్లు ఉపేందర్ రెడ్డి, మారం రవికుమార్ నిరంజన్ రెడ్డి చిదురాల హరికృష్ణ దుంపల సంపత్ ఎండీ నజీర్ పాల్గొన్నారు.



# దేశానికి స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ

**తుంగతుర్తి , విశాల భారతి:** ప్రపంచానికి స్ఫూర్తిప్రదాతగా మహాత్మా గాంధీ పేరు ప్రఖ్యాతులు సాధించారని ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ అన్నారు.సోమవారం తుంగతుర్తి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కవిత రాములు గౌడ్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి బానిసత్వం నుండి భారతదేశాన్ని విడిపించడానికి గాంధీజీ ఎన్నో ఉద్యమాలు చేశారని!సత్యం,అహింసను ఆయుధంగా చేసుకున్నారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని ,భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంలో ఆయన పాత్ర చాలా గొప్పదని కొనియా డారు.గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ ఆలోచనలు,సిద్ధాంతాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గ్రంథాల చైర్మన్ గోపగాని రమేష్, ఏపీవో కృష్ణ, సెర్ప్ ఐకేపీ సీసీ యాదగిరి, టైపిస్ట్ దశరథ,తదితరులు పాల్గొన్నారు.



## కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునగాల, విశాల భారతి:** మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో ఎస్సీ కాలనీలో కేవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసి మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, ప్రధాన లక్ష్యంతో 2008 అక్టోబర్ 2న ఏర్పడింది. కుల వివక్ష రూపాలు సమస్యలను గుర్తించి వాటి నిర్మూలనలకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో దళితులకు అండగా నిలబడింది దళితులు అభ్యుదయ వాదులందరినీ సమీకరించి ప్రతిఘటన ఉద్యమాలను నిర్వహించింది దళితులతో పాటు ఇతర కులాల వారిపై సాగే వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్నది ఏ కులంలో పుట్టిన ఏ రాజకీయ పార్టీలో ఉన్న కుల వివక్ష నిర్మూలించాలని భావించే వారిని సంఘంలో పనిచేయిస్తున్నది. కులాంతర వివాహాలను ప్రోత్సహి స్తుంది. భూమి బడ్జెట్ దేశ సంపదలో వాటాకై ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్లపై అమలుకై పోరాడుతున్నది విద్యా వైద్యం దళితుల హక్కుల అమలుకు పోరాడుతున్నది దళితుల ఐక్యతకు కృషి చేస్తున్నది ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తోంది సంఘం లక్ష్యాలు, కార్యాచరణ పట్ల భిన్నాభిప్రాయాలు ఉన్న కలిసి పనిచేస్తున్నాము. సామాజిక ఆర్థిక సమానత్వం సాధించాలని విశాల ఐక్యత ద్వారా కుల వివక్షను నిర్మూలించి అంతిమంగా కుల వ్యవస్థనే నిర్మూలించాలనే లక్ష్యంతో పోరాడుతున్నది. కెవిపిఎస్ ఏర్పడిన తర్వాత 11 వేల గ్రామాల్లో సర్వేలు నిర్వహించి వెల్లడైన ఘటనలు హృదయ విధారకంగా ఉన్నాయి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మైసయ్య, సైదులు, వట్టెపు కోటయ్య, ఉదయ్ కుమార్, యల్లమ్మ, నాగయ్య పాల్గొన్నారు.



## 'గుండాలలో గడప గడపకు కాంగ్రెస్'

**గుండాల, విశాల భారతి :** గుండాల మండలం దామరతోగు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుతారి వెంకటయ్య ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంలో భాగంగా పినపాక నియోజకవర్గ కన్వీనర్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లా విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారెంటీ, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,ఆరు గ్యారంటీలు గురించి ప్రజలకు వివరించారు. రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కల్పిస్తామని, అదేవిధంగా రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్లలో ప్రవేశ పెట్టినటువంటి పథకాలను క్లుప్తంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవారికి న్యాయం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు బషీరుద్దీన్, పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి నితిన్, కరకగూడెం మండల నాయకులు చందా నాగేశ్వరరావు, కొత్తపల్లి సత్యనారాయణ, సుతారి ఆదినారాయణ వజ్జా మహేష్ కొమ్ము నాగేంద్ర, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.




## పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**'హస్తం' కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్వర్యంలోపాలకుర్తి మండలం తీగారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ యువజన నాయకులు మొగుళ్ళ మధుగౌడ్ చెన్నూరి అనిల్ కుమార్ రేగుల వెంకటేష్ బాలగాని ఆంజనేయులు గౌడ్ నీలారపు వెంకటయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతు కుమార స్వామి ప్రధాన కార్యదర్శి మొగుళ్ళ వీరాంజనేయులు గౌడ్ బైకాని శ్రీనివాస్ యాదవ్ బత్తుల కుమార్ చెన్నూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి గాంధీజీ సేవ చిరస్మరణీయం

**మోతె , విశాల భారతి:** మండల కేంద్రంలోనీ తాసిల్దార్ కార్యాలయంలో, ఆయా గ్రామపంచాయతీలల్లో సోమవారం ఘనంగా గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలో పాల్గొన్న మండల తాసిల్దార్, ప్యాక్స్ చైర్మన్లు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసినటువంటి సేవ ఈ దేశ పౌరులుగా మనము ఎన్నటికీ మరువనిదని అన్నారు. మహాత్ముని మార్గంలో హింసను వదిలి అహింస మార్గంలో మనం అనేక సమస్యలను పరిష్కరించి సమసమాజాన్ని స్థాపించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ప్రకాష్ రావు, ఆర్ఐలు మన్సూర్ అలీ, అజయ్ , కార్యాలయం సిబ్బంది ,గ్రామ సర్పంచి కొడకండ్ల నర్సిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఉబ్బపల్లి ఉప్పమ్మరామచంద్రు, పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి, రేషన్ డీలర్ రామిరెడ్డి , అంగన్వాడి టీచర్ గోవిందమ్మ , నాగిరెడ్డి, వెంకన్న, శీను, వీరయ్య, వెంకటేష్, మండల సీనియర్ నాయకులు దారమల్ల వెంకన్న , మాజీ సర్పంచ్ పెరుగు ఉపేందర్ , మాజీ యంపిటిసి పెరుగు మహేష్ , మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా నరేష్ నాయక్ , గ్రామ శాఖ అధ్యక్షులు బోజ్యా బాబు , కావిటి రవి పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను యువత సాధించాలి



**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ టీ డబ్బులు ఇచ్చే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో (మహాత్మా గాంధీ) మోహన్ దాస్ కరంచంద్ గాంధీ గుప్తా 154వ జయంతి వేడుకలు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులచే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్చతా హీ సేవా వజ్రోత్సవాలు చివరి రోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా గాంధీ ఆనాడు ఉప్పు సత్యాగ్రహం , ఆనాటి బ్రిటిష్ పరిపాలన విధానాలకు ఆయన చేపట్టిన ఉద్యమాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని , అప్పట్లో విదేశీ వస్త్రాలు వద్దు స్వదేశీ వస్త్రాలే ముద్దు అని గొప్పగా చెప్పిన మహానేత మహాత్మా గాంధీ అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం , గ్రామ ప్రజలు కలసి ఈ సభలో ఉపాధి హామీ పనులు , గ్రామంలో ఉన్న పెండింగ్ పనులు , తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్ , ఎంపిటిసి రాంపల్లి కృష్ణ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , బిఆర్ఎస్ బూత్ కమిటీ కన్వీనర్ బబ్బూరి పోశెట్టి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్ , గ్రామ కార్యదర్శి ఆమని , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల చంద్రయ్య యాదవ్ , కో ఆప్షన్ సభ్యులు కళ్లెం క్రిష్ణా గౌడ్ , గ్రామ వార్డు సభ్యులు బబ్బూరి సాగర్ గౌడ్ , పబ్బాల రమేష్ , కోటయ పోచయ్య , ,పబ్బాల మాధవి , బిఆర్ఎస్ నాయకులు చుక్కల మల్లయ్య యాదవ్ నోముల నర్సింహ్మా యాదవ్ పబ్బాల సంజీవ, ఎంఆర్పిఎస్ కోట సుధాకర్ కోట చంద్ర శేఖర్, నాయకులు కోట బిక్షపతి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడుని మండల కేంద్రంగా ప్రకటించాలి

**చిట్యాల, విశాలభారతి :** చిట్యాల మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ వెలిమినేడు ని మండల కేంద్రంగా చేయాలని వెలిమినేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణ చేశారు. అనంతరం సాధన సమితి నాయకులు మాట్లాడుతూ వెలిమినేడు మండలం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని పది గ్రామాలను కలుపుతూ వెలిమినేడును మండలం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేశబోయిన నరసింహ, పోలగోని శివప్రసాద్, అఖిలపక్షం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

- ఆడబిడ్డకు జన్మనిచ్చిన యువతి
- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన
- పరారీలో వైద్యుడు








**తొర్రూరు, విశాల భారతి:** వైద్యం వికటించి తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి చెందిన ఘటన సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని అమర్ సింగ్ తండాకు చెందిన భూక్య పున్నమ్మఅమీనాల కూతురు గుగులోతు సంధ్య (24) సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం సోమ్లా తండా గ్రామానికి చెందిన గుగులోతు మహేష్ తో మూడేళ్ల క్రితం వివాహమైంది. గర్భం దాల్చిన యువతి కొన్ని నెలల నుంచి తల్లి గారికి వద్ద ఉంటుంది.9 నెలలు నిండిన నిండు గర్భిణికి ఆదివారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో పట్టణంలోని పద్మావతి నర్సింగ్ హోమ్ కు తల్లిదండ్రులు వైద్యం కోసం తీసుకువచ్చారు. తీవ్రమైన పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను పరీక్షించిన వైద్యుడు యాదగిరిరెడ్డి గర్భిణీకి పరీక్షలు జరిపి సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఆపరేషన్ చేయాలని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకొని ఆపరేషన్ చేశారు. గర్భసంచిలో సమస్య ఉందని తొలుత చెప్పిన వైద్యుడు ఆపరేషన్ తంతు పూర్తి చేశాడు.పండంటి బిడ్డకు యువతి జన్మనిచ్చింది. తీవ్ర రక్తస్రావంతో సంధ్య స్పృహ కోల్పోయింది.మెరుగైన వైద్యం కోసం వరంగల్ హజార హాస్పిటల్ కు తరలించారు. తరలించే లోపే సంధ్య మృతి చెందింది.అక్కడ వైద్యులు చూసి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆదివారం అర్ధరాత్రి సోమవారం తెల్లవారుజామున మృతదేహాన్ని తీసుకువచ్చి హాస్పటల్ లో పెట్టారు.వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు, తండవాసులు హాస్పిటల్ ముందు ఆందోళన చేపట్టారు. గిరిజనుల ఆందోళనలతో వైద్యుడు డాక్టర్ యాదగిరి రెడ్డి పరారీలో ఉన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.



## గాంధీ మార్గం అనుసరణీయం

**జఫర్ గడ్, విశాల భారతి :** మన దేశానికే కాక ప్రపంచ దేశాలకు గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్,గ్రామశాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్ పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 154 జయంతి వేడుకలను జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుచూ మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం గాంధీజీ అనుసరించిన మార్గమే శిరోధార్యమన్నారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో దాంశెట్టి రామయ్య,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న,దొడ్డ రాజ్ కుమార్,బెలిదె హరిశంకర్,అంచూరి శరత్, దాంశెట్టి ప్రసాద్,పట్టూరి వేణు,బజ్జూరి సుధీర్ సంతోష్,తాటిపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## 'జీవో నెంబర్ 142 రద్దు చేయాలి'

**కోదాడ, విశాల భారతి:** వైద్య మరియు ఆరోగ్య శాఖలో హేతుబద్ధీకరణ పేరుతో డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయాల ఎత్తివేత, మరియు సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఎంఎస్ 142 ను బేషరతుగా రద్దు చేయాలని 142 జీవో రద్దు కమిటీ సూర్యాపేట జిల్లా ప్రతినిధులు కోదాడ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 142 జీవో రద్దు కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 142 జీవోతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికి కోల్పోతుందన్నారు. ప్రజల ఇంటి ముంగిటకు ఆరోగ్య సేవలు అందిస్తున్న శాఖను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.142 జీవో రద్దు స్టీరింగ్ కమిటీ నాయకులు యాతాకుల మధుబాబు, అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో ఇటువంటి జీవో గొడ్డలి పెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యాతాకుల మధుబాబు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ నవ్య, ముక్కా శ్రీను, మహేష్, కృష్ణ , అంజన్న, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ ఫర్హీన్ , త్రినాధ్ , లింగయ్య, శైలజ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఘనంగా కామ్రేడ్ నరసింహులు జయంతి

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో విప్లవోద్యమ ముద్దుబిడ్డ కామ్రేడ్ నల్ల నర్సింహులు 97వ జయంతి వేడుకలను కడవెండి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటి పెల్లి మహేష్, గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెత్లేన గారి ఆధ్వర్యంలో ఆ మహనీయుని స్తూపం వద్ద జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ బసవ సావిత్రి, జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, హాజరై ఆ మహనీయుని స్తూపం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్ల నరసింహులు 1926 అక్టోబర్ 2న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో జన్మించారని ప్రజలకు జరుగుతున్న అవమానాలపై తిరగబడ్డ నరసింహులు ఉద్యమ బాట పట్టారని విసునూరు రామచంద్రారెడ్డిని తల్లి జాన మ్మకు ఉద్యమం ద్వారా ముచ్చమటలు పట్టించిన యోధుడు నల్ల నర్సింహులు తనను అనేక మార్లు జైలులో వేసిన తన పోరాటాన్ని వీడని మహనీయులు నల్ల పులిగా పేరుగాంచారని నల్ల నరసింహులు చేసింది వ్యక్తుల పోరాటం కాదని వర్గ పోరాటమని ఆయన త్యాగాలు యావత్ తెలంగాణ ప్రజలందరూ మరవలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ భాష, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, ఉపసర్పంచ్ కాశ బోయిన నగేష్, వంగ అర్జున్, నల్ల ఉమేష్, నల్ల లక్ష్మీపతి, నల్ల వీరస్వామి, నల్ల ఉమా, నల్ల రామచందర్, పడమటి కొమురయ్య, షఫీ,మల్లేష్,అశోక్, సాయిలు మహేష్, కుమార్, యాదగిరి, కొమురయ్య, అంజయ్య, శ్రీను, బిక్షపతి, విష్ణుమూర్తి విక్రం, సుధాకర్, పెంటయ్య, ఐలయ్య, మొగులయ్య, రాములు, సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.



## అహింసా పద్ధతిలో స్వాతంత్ర్యం తెచ్చిన ఘనుడు గాంధీజీ

**కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి, విశాల భారతి :** స్వాతంత్ర్యం కోసం జీవితాంతం అంకితభావంతో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గ్రామ పంచాయతీ దగ్గరలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి అలాగే కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో సత్యం అహింస అనే నినాదంతో ఉప్పు సత్యాగ్రహం దీక్ష చేపట్టి స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ ఆశయాలను సాధించే దిశగా ప్రయాణించి గాంధీ కలలు కన్నా దేశాన్ని నిర్మించుకోవడం కోసం ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అనర్హులకేనా?

**మునగాల, విశాల భారతి:** సంక్షేమ పథకాలు గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని మునగాల మండలం పరిధిలోని రేపాల సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయలు ఇచ్చే సంక్షేమ పథకాలు లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపాల గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ సెక్రెటరీ ఇంటింటికి సర్వే చేయకుండా గ్రామపంచాయతీ గుమస్తాలు పెట్టి చేతులు దులిపేసుకున్నాడు పంచాయతీ గుమస్తా సర్వే చేయకుండా తన సొంత గృహంలో సర్వే చేసుకున్నా డు అర్హులకు కాకుండా అధికార పార్టీ వాళ్ళకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించినారు. గ్రామపంచాయతీ వార్డు నెంబర్స్ కి తెలియకుండా లబ్ధిదారులను ఎంపిక చేయటం సరైన పద్ధతి కాదని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయాలని ప్రభుత్వా కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోగిరెడ్డి వెంకట్ రెడ్డి, 9వ వార్డు మెంబర్ సోంపంగు అక్కమ్మ, గంట వెంకన్న, గండు రామస్వామి, ఎర్ర ముత్తయ్య, రావులపెంట వెంకయ్య, మాతంగి తిరపయ్య, ఎర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతం ప్రపంచ దేశాలకే ఆదర్శం



**ఆమనగల్లు, విశాల భారతి:** కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం ప్రపంచ దేశాలకే ఆదర్శమని కొనియాడారు. స్వతంత్ర ఉద్యమంలో మహాత్ముని పాత్ర మరువలేనిదని, అది ప్రపంచ దేశాలకే ఆదర్శమని తెలిపారు. మహాత్మా గాంధీ సత్యాగ్రహ దీక్షతో బ్రిటిష్ వారిని భయపెట్టి మనకు స్వాతంత్ర్యాన్ని అందించారని పేర్కొన్నారు. కేవలం సత్యం, అహింస అనే ఆయుధాలతో, ఒక గొప్ప వ్యక్తిత్వంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని పడగొట్టి, దేశానికి స్వాతంత్ర్యం తేవడం గాంధీజీ జీవితం నుంచి మనం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అదికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా సర్పంచులు రామ్, శంకర్, నరేందర్, సీనియర్ నాయకులు యాదయ్య గౌడ్ మాల మల్లేష్ క్యామ శేఖర్, బాలరాజు, జవహర్ లాల్, అజ్గార్ అలి, మధు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు శాభుద్దిన్, టౌన్ అధ్యక్షుడు భానుకిరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యామ రాజేష్, బోసు రవి, శ్రీకాంత్, తులసి రామ్, రమేష్, పాండు, ప్రవీణ్, వంశి, చందు గంజి, రామకృష్ణ, బాలకృష్ణ, రంగా, శ్రీను, విజయ్ రాథోడ్, సురేష్, నర్సింహా, మహేష్, నరేష్, సెవ్యా, మల్లేష్, సత్యం, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలోకి బారీగా చేరికలు

**ఆమనగల్లు, విశాల భారతి:** సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వేంకటేష్, ఎఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధి లోని ఆయా గ్రామాలలోని బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో ఆదివారం జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాధనంగా ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలు అందించడంలో అగ్రస్థానంలో నిలిచిందని దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రములో కొనసాగుతున్నయనీ ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో, ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, తదితరులు ఉన్నారు.



## జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలో గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ భారతీయ న్యాయవాది, రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త, రచయిత భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయవాద ఉద్యమానికి నాయకులుగా మారారన్నారు. గాంధీ తన సిద్ధాంతానికి అంతర్జాతీయంగా గౌరవించబడ్డాడు. రాజకీయ, సామాజిక పురోగతి సాధించడానికి అహింస నిరసననే (సత్యాగ్రహం) అని తెలిపారు. గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం కోసం పాలకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, నరేష్ యాదవ్, వినోద్ పాటిల్, ఔటి శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు

## కెఎల్ ఐ ప్రాజెక్టును సీఎం కేసిఆర్ ఎప్పుడో మరిచిపోయారు

- **టిఆర్ఎస్, బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తిలో ఒక్క ఎకరాకూ నీరు అందలే**
- **కెఎల్ఐ ద్వారా సాగు నీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం**



**ఆమనగల్లు, విశాల భారతి :** కెఎల్ఐ ద్వారా సాగు నీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని టిఆర్ఎస్, బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి నియోజకవర్గంలో కొత్తగా ఒక్క ఎకరాకు నీరు అందించలేదని జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఆచారి చెప్పారు. సోమవారం ఆమనగల్లులో మాట్లాడుతూ కెఎల్ఐ ప్రాజెక్టును సీఎం కేసిఆర్ ఎప్పుడో మరిచిపోయారని ఆయన వివరించారు. ప్రాజెక్టుకు రూ.500 కోట్లు మంజూరు అయితే నేటికి కాల్వలు మంజూరు కాలేదని, భూనిర్వాసితులకు పరిహారం అందలేదని, మంజూరైన డబ్బులు ఎక్కడికి పోయాయో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2017లో కల్వకుర్తి నియోజకవర్గంలో సీఎం పర్యటనను బీజేపి అడ్డుకుంటే యేడాదిలోగా చివరి ఆయకట్టు అయిన మాడ్గుల మండలం నాగిల్ల వరకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారని, కాల్వలు పూర్తి చేయకుండా నీరు ఎలా అందిస్తారోనని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ధి పోందేందుకు ఒక పంప్ హౌస్ ను ప్రారంభించి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ మోసం చేశారని విమర్శించారు. పథకాల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ డ్రామా ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెపుతారని ఆచారి తెలిపారు.



## భీమ్‌గల్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్‌గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, బాల్కొండ నియోజకవర్గ యువజన అధ్యక్షులు నాగేంద్ర, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరాడి రాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి విక్రమ్, కిసాన్ కేత్ జిల్లా కార్యదర్శి శివ క్రాంతి, శ్యామ్ రాజ్, రహిమాన్, లింబాద్రి, రంజిత్, రంజిత్, మహేష్, అజయ్, వంశీ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం అక్లుర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి తనను గెలిపించాలని కొరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ మహిళా ఖాతాలో ప్రతీ నెల 2500 నగదు బదిలీ కింద వస్తాయని తెలిపారు. రైతు పెట్టుబడి సాయం ఏడాదికి 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12వేల సాయం అందుతుందని అన్నారు. ఫింఛను నెలకు 4వేలకు పెంచి,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్ల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడి భాగ్య, మండల పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మహిళా అధ్యక్షురాలు స్వరూప,బిసి సెల్ అధ్యక్షుడు రమణ,మండల యూత్ అధ్యక్షుడు ఆత్మరం,దామోదర్,రాజేందర్, మల్లారెడ్డి,సురేందర్,సాగర్,మాజిద్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గోన్నారు.

## గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన జితేంద్రనాథ్ శెట్కర్



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణాఖేడ్ మున్సిపల్ లో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు జితేంద్రనాథ్ షేట్కార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాహిర్ అలీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ భారతీయ న్యాయవాది, రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త, రచయిత భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయవాద ఉద్యమానికి నాయకులుగా మారారు. గాంధీ తన సిద్ధాంతానికి అంతర్జాతీయంగా గౌరవించబడ్డారు. రాజకీయ, సామాజిక పురోగతి సాధించడానికి అహింస నిరసననే సత్యాగ్రహం అని తెలిపారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని 8వ వార్డ్ లో నూతన డ్రైనేజీ పనులను ఖేడ్ మున్సిపల్ చైర్మన్ రూబీన నజీబ్ పరిశీలించారు. అనంతరం డ్రైనేజ్ పనులను త్వరలో క్లియర్ చేయాలని కాంటాక్ట్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## నారాయణఖేడ్ లో మెగా రక్తదాన శిబిరం

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి నివాసం వద్ద పీకేఆర్ ట్రస్ట్ లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ సి ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వందమంది యువకులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని.. శిబిరం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్ రెడ్డి ఈ సందర్భంగా కీర్తిశేషులు స్వర్గీయ పట్లోల కిష్టారెడ్డి మాజీ శాసన సభ్యులు, వారి మనవడు అన్వేష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ NSui నాయకులు భారీ కేకును కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ లకు పండ్లు బ్రేడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**ఆమనగల్లు, విశాల భారతి :** జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడకలను కడ్తాల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడ్తాల మండల జడ్పిటిసి దశరథ్ నాయక్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, కడ్తాల, ఆమనగల్లు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ లు హాజరై స్థానిక గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీ భావించారన్నారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, వైస్ ఎంపీపీ ఆనంద్, స్థానిక సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ గ్రామ వార్డు సభ్యులు గణేష్, మహేష్ బిక్షపతి, రామచంద్రయ్య, నరేందర్ రెడ్డి, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులుఎ ర్రోళ్ల రాఘవేందర్, బీసీ సంఘం అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు ఇర్షాద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు క్యామ వెంకటేష్, కొప్పుకృష్ణ, కుకుట్ల శీను, సిద్దిగారి సురేష్, సత్యం, రాయికంటి సురేష్ మరియు రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, బిక్కుమాండ్ల మోహన్, కడ్తాల్ మండల ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు వాసుదేవులు,వెంకటయ్య, లక్ష్మణ్, గుద్దేటి సత్యనారాయణ, రాజశేఖర్, రవి, మండల ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, అర్థం రవికుమార్, మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వీరేంద్ర గుప్తా,ఆర్య వైశ్య సంఘ సభ్యులు ఊలే వెంకటయ్య,నరేందర్ బొగ్గారపు వీరేష్, సంధ కిరణ్, వీరేష్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి అనుసరణీయం మహాత్మ గాంధీ ఆశయాలు

**ఆమనగల్లు, విశాల భారతి :** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మున్సిపాలిటీలోని 12వ వార్డులో స్వచ్ఛ హి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ యావత్ భారతావని అంతా గాంధీజీ శాంతి యుత పోరాటానికి మద్దతు పలికిందని, కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు కండె పాండురంగయ్య, కాసుల కృష్ణయ్య, మేడిశెట్టి శ్రీధర్, యస్. శేఖర్, పాపిశెట్టి రాము, బిక్కుమాండ్ల శ్రీనివాస్, విడియాలరవి, సామల వెంకట్, బొజ్జ నర్సింహ, నటరాజు బిక్కుమాండ్ల యాదయ్య, గోరేటి నరసింహ, ఉప్పల్ శ్రీధర్, ప్రభాకర్, సత్యం, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు చెక్కల లక్ష్మన్, శ్రీకాంత్ సింగ్, దుద్దు కృష్ణ కండే సాయి పాల్గొన్నారు.

# చిన్నారి పెద్ద మనసు



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం నాగేంద్ర నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కృష్ణ కుమార్తె చిన్నారి కృతిక వచ్చే ఎన్నికల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మళ్ళీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న రూ. 3840 ఎన్నికల ఖర్చు నిమిత్తం మంత్రికి విరాళంగా అందజేశారు. చిన్నారి కృతిక అభిమానానికి మంత్ర ముగ్ధుడైన మంత్రి చిన్నారిని గారాబం చేశారు. కల్మషంలేని చిన్నారి మనసు తనపై ఇంత అభిమానం చూపడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. కృతిక తన సోదరి కార్తీకకు మంత్రి శుభాశీస్సులు అందించారు.



## ధర్పల్లిలో 154వ గాంధీ జయంతి వేడుకలు

**ధర్పల్లి, విశాల భారతి :**గాంధీ జయంతి సందర్భంగా ధర్పల్లి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బాపూజీ విగ్రహానికి పూల దండలు వేసి మిఠాయి పంచుకొని 154 వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ మాట్లాడుతూ.. గాంధీజీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. 1869 అక్టోబర్ 2న జన్మించారని ఈరోజు మన భారతదేశం స్వాతంత్రంగా స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే గాంధీ చేసిన ఉప్పు సత్యాగ్రహం, అహింస మార్గం వల్లే ఈరోజు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లసారిక రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్, ఎంపీడీవో లక్ష్మణ్, విడిసి చైర్మన్ అర్గుల రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సైఫోద్దిన్, హనుమంత్ రెడ్డి, సురేందర్ గౌడ్,బంగారు రాము,గంగాధర్, సామేందర్, రాజేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





# సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు

- **సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం**
- **నకిరేకల్ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట, విశాలభారతి:** సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి సీఎం కేసీఆర్అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు, షీప్, గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్ఎంపీ యూనియన్ బిల్డింగ్ నిర్మాణ పనులకు కూడా భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు, కల్యాణ లక్ష్మీ , షాదీముబారక్, లాంటి అద్భుతమైన పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత మనదేనన్నారు.

**మండలంలోని పలు గ్రామాల్లో శంకుస్థాపనలు, ప్రారంభాలు..**

మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆంజనేయ స్వామి దేవాలయ పునఃనిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సర్నేనిగూడెంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, రూ. 10 లక్షల వ్యయంతో వడ్డెర సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెల్లంకి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షల వ్యయంతో వడ్డెర సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన బస్ స్టాండ్ ను ఆయన ప్రారంభించారు. సిరిపురం గ్రామంలో రూ. 9 కోట్లతో నిర్మించనున్న ఇంద్రపాలనగరం, వెలిమినేడు వయా సిరిపురం బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, జడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్ మోహన్, సింగిల్ విండో చైర్మన్నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్కంభంపాటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశ్ స్థానిక సర్పంచ్ లు ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మి నరసింహ, మెట్టు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పిండిప్రోలులో ఘనంగా గాంధీజీ జయంతి

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలయపాలెం మండలంలోని పిండిప్రోలు హైస్కూల్లో జాతిపిత మహాత్మా గాంధీ, జయంతి సందర్భంగా ఆయన ఫొటోకు పిండిప్రోలు గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామానికి చెందిన తెలంగాణ స్వతంత్ర సమరయోధులు తాతా కృష్ణమయ్య, ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు, తిరుమలయపాలెం పిఏసిఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, వార్డ్ మెంబర్లు ,జడ్పిహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ పరికపల్లి చంద్రశేఖర్, పసలాది సత్యనారాయణ, ముత్తయ్య తాత రవీందర్, గోకినపల్లి ఉపేందర్, ఇల్లెందుల కాశయ్య, రాయల జనార్ధన్, గుర్రం. ఉప్పలయ్య రవీందర్, దూదిమెట్ల శ్రీను, శరత్ నాగి తదితరులు పాల్గొన్నారు.



## నూతన సి. సి రోడ్లకు శంకుస్థాపన

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణంలో 17వ వార్డులోని అంతర్గత నూతన సి.సి రోడ్డు, డ్రైనేజ్ కు, హైమాస్ లైటింగ్ల కోసం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా 17వ వార్డులో జరిగిన శాశ్వత ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ బెల్లంపల్లి అభివృద్ధి ప్రదాత.. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రత్యేక చొరవతో 17 లో వార్డులో అనేక అభివృద్ధి పనులు చేసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ 17లో వార్డు ప్రజలు బిఆర్స్ పార్టీ కి అండగా ఉండాలని, మాతో మా వెంట ఉన్న ప్రజలను కన్నబిడ్డలుగా చూసుకుంటామని భరోసాను ఇచ్చి 17వ లోని 45 మంది కుటుంబాలకు శాశ్వత ఇల్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్వేతాశ్రీదర్, కౌన్సిలర్లు గోపిక రమేష్,అశోక్ గౌడ్,దామర శ్రీనివాస్, కొమ్ము సురేష్ , బిఆర్స్ నాయకులు శ్రీదర్ ,నెల్లిరమేష్,తడకరవి,దాసరి రమేష్,దామర కిరణ్ , కుంబాల రాజేష్ పాల్గొన్నారు.




## గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన ఆశా వర్కర్లు

**బెల్లంపల్లి, విశాల భారతి :**తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు నిర్వహిస్తన్న సమ్మెలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 8వ రోజు సమ్మెలో బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆశ వర్కర్లు పూల మాలవేసి వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ గాంధీ జయంతి నాడు గాంధీ ఆశయాలను గుర్తుతెచ్చుకొని ఆశా వర్కర్లు ప్రభుత్వానికి, ప్రజలకు చేసే పనిని వర్కర్లు గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశామని తెలిపారు. నేటికీ సమ్మె ఎనిమిది రోజులు గడుస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని.. ఆశా వర్కర్లు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గర్భిణీ స్రీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆశ వర్కర్లు లేని లోటును ప్రభుత్వం గుర్తించాలని వెంటనే 26 వేల కనీస వేతనం న్యాయపరమైన డిమాండ్లను తీర్చాలని లేనియెడల సమ్మెని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



## అంత్యక్రియలో పాల్గొన్న జితేంద్రనాథ్ షేట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండలం ఎన్కిమూరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పండరినాథ్ రావు పటేల్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని జితేంద్రనాథ్ షేట్కార్ సోమవారం వారి భౌతిక దేహాన్నికి పూల మాల వేసి నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. తరువాత వారి సోదరులుడు రాజు పటేల్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో వారితో మనోజ్ పటేల్, శివాజీ పటేల్, నారాయణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు, నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, గోపాల్, మారుతీ రెడ్డి, ధనజీ పటేల్, మారుతీ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు

# ఇండియా మహిళా క్రికెట్ జట్టులో రాణిస్తున్న గొంగడి త్రిష

- **అభినందించిన భద్రాచలం సిటీ స్టైల్ అధినేత వెంకటరామిరెడ్డి**



**భద్రాచలం, విశాల భారతి:**భద్రాచలం మారుమూల గ్రామంలో పట్టుదలకి మారుపేరుగా చెప్పుకుంటున్న గొంగడి త్రిష క్రికెట్ పై మక్కువ పెంచుకొని అంచెలంచెలుగా ఎదిగి ఇండియన్ మహిళా క్రికెట్ జట్టులో స్థానం సంపాదించి మహిళా క్రికెట్ జట్టులో కీలకంగా మారిన త్రిషను భద్రాచలం సిటీ స్టైల్ అధినేత వెంకటరామిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నివాసి త్రిష ఇండియన్ క్రికెట్ జట్టులో కీలకంగా మారి తన ప్రతిభను చాటుతున్నందుకు గర్వంగా ఉందని వారి తల్లి తండ్రి కూడా ఆమె క్రికెటర్ గా ఎదిగేందుకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని వారికి కూడా ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం ప్రాంతం నుండి వెళ్లటం సంతోషంగా ఉందని ఇటువంటి ఆణిముత్యాలను ప్రతి ఒక్కరం ప్రోత్సహించాలని ఆయన అన్నారు ఆమె ప్రాక్టీస్ నిమిత్తం సికింద్రాబాద్లోని ఈస్ట్ మారేడుపల్లిలో ఉంటున్నారని ఆమెను కలిసి అభినందించి రావడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



## అభివృద్ధి కార్యక్రమలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే చిన్నయ్య

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డ్ లో 50 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్, సీసీ సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను, 16వ వార్డ్ లో 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్, సీసీ సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను, 18వ వార్డ్ లో 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్, సీసీ సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్వేత, కౌన్సిలర్ అఫ్సర్, సుజాత , లక్ష్మి , ఇతర ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహం వద్ద బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దీక్ష చేసారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి సెంట్రల్ జైల్లో ఉంచారని.. నారా చంద్రబాబు నాయుడుని సిబిఐ వారు ఎన్ని ముప్పు తిప్పలు పెట్టిన కూడా నీతి నిజాయితీగా వారు సిబిఐ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పినటువంటి గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఇట్టి దుర్మార్గమైన చర్యను ఖండిస్తూ తక్షణమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం క్షమాపణ చెప్పి విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ పక్షాన కోరుకుంటున్నామని.. లేనియెడల తెలంగాణ రాష్ట్ర యావత్తు ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియ జేస్తున్నామన్నరు. బెల్లంపల్లి పట్టణంలోని గాంధీజీ విగ్రహం వద్ద నిరసన దీక్షలో పాల్గొన్న నాయకులు పట్టణ అధ్యక్షులు టీ మణి రామ్ సింగ్, బెల్లంపల్లి నియోజక ఇంచార్జి గద్దల నారాయణ, ఓ జీవరత్నం, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బొల్లు మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కే నారాయణ, పట్టణ తెలుగు యువత నాయకుడు హరికిషన్ పాండే, యంత్రం శంకరయ్య, సిరికొండ కనకయ్య, ఎండి హాసన్ ఎండి తహర్ డి చంద్రమౌళి బెల్లంపల్లి ఏరియా టిఎన్టిసి నాయకులు పట్టి రాయలింగు, మేకల రాజయ్య, ఏ సదానందం, జి చంద్రశేఖర్, కే గణేష్, ఈ రాజేశ్వర్ పాల్గొన్నారు.



## విజిలెన్స్ కమిటీ మెంబర్ లక్ష్మయ్య కు ఘన సన్మానం

తుంగతుర్తి , విశాల భారతి: జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో నూతన సభ్యునిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి లక్ష్మయ్య ను టీయూడబ్ల్యూజే హెచ్ 143 తుంగతుర్తి మండల అధ్యక్షులు బింగి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం తుంగతుర్తి మండల జర్నలిస్టులు నాయకులు లక్ష్మయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ... నామినేటెడ్ పోస్టుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత న్యాయస్థానం కలిపిస్తున్నారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే కాకుండా జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండగడుపుల ఎల్లయ్య,పల్ల సత్యనారాయణ, బొమ్మర బోయిన శ్రీనివాస్, ఎస్ కే దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట పాత బస్టాండ్ ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు కన్నేకంటి వెంకటేశ్వరాచారి.మాజీ సర్పంచ్ ఆకవరం మధుబాబు. మండల ప్రధాన కార్యదర్శి కాంజోజు శ్రీనివాసాచారి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మారోజు అనంతచారి స్వర్ణకార సంఘం మండల ఉపాధ్యక్షులు ఆకవరం శ్రీనివాసచారి. కాన్జోజు పాండురంగ చారి. మారోజు రాఘవాచారి.ఆకవరం ఉదయ్ చారి.దశరథచారి కొండోజు. నాగరాజు చారి.శుభకోటి శ్రీకాంత్ చారి.శంకరాచారి.సంజయ్. అప్పాజీ తదితరులు పాల్గొన్నారు



## నడిగూడెం మండలంలో ఘనంగా గాంధీజీ జయంతి

**నడిగూడెం, విశాలభారతి:**మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని, వారి త్యాగం మరువలేనిదని అన్నారు. శాంతి, అహింస అనే మార్గంను ఎంచుకొని దేశ స్వాతంత్ర ఉద్యమం లో ఎంతోమందిని భాగస్వామ్యం చేసి పోరాటం చేశారని గుర్తు చేశారు. గాంధీ చేసిన పోరాట త్యాగ ఫలితం మూలంగానే జాతిపితగా పేరుపొందారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీజీ ఆశయాల కనుగుణంగానే పరిపాలన కొనసాగిస్తున్నాయని వివరించారు. నేటితరం యువత గాంధీ ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్కు నందు గల గాంధీ విగ్రహానికి పూలమాల లేచి నివాళులర్పించారు. మండల కేంద్రంలో గాంధీ పార్క్ నందు గల విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూనె నాగన్న, అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయం లో సర్పంచులు కార్యదర్శులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏం ఎర్రయ్య, ఎంపీఓ వై లింగారెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు తదితరులు ప్రజా ప్రతినిధులు అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్లు, నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న కేసీఆర్



**నడిగూడెం, విశాలభారతి:**ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు ఉపాధి దొరుకుతుందని ఆశపడ్డ నిరుద్యోగ యువకులకు కెసిఆర్ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ విమర్శించారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ టిఎస్పిఎస్ ద్వారా నిర్వహిస్తున్న ప్రభుత్వ నియామకాల ప్రశ్న పత్రాలు లీకేజీలైన ప్రభుత్వ ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని ఆయన మండిపడ్డారు.గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్ కానిస్టేబుల్ ఎస్సై టీచర్ పోస్టులు అమ్ముకానికి పెట్టిందన్నారు. వెంటనే టిఎస్పిఎస్ఎస్ ను రద్దుచేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. హామీలు నెరవేర్చకుండా మాయమాటలతో మళ్ళీ ఎన్నికలకు వస్తు.ఇంటికొక ఉద్యోగం నిరుద్యోగ భృతి లక్ష ఉద్యోగాలు అని గారడి మాటలు చెప్పిన కేసీఆర్ కు రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగుల చేతిలో ఓటమి తప్పదు అన్నారు.



## వెంకట్ రెడ్డి ఆశయాలు సాధించాలి

**నడిగూడెం, విశాలభారతి :** నడిగూడెం మాజీ సింగిల్‌విండో చైర్మన్ బూతుకూరి పెద్ద వెంకటరెడ్డి ఆశయాలు సాధించాలని, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి కోరారు. సోమవారం జరిగిన వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. వెంక రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ దేవబత్తిని సురేష్‌ప్రసాద్, యాతాకుల మధుబాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూత్కూరు వెంకటరెడ్డి, చాకిరాల సర్పంచ్ యాతాకుల వీరస్వామి, డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి, మాజీ డైరెక్టర్ ఏనుగుల రామారావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, బూత్కూరి సందీప్, టిఆర్ఎస్ నాయకులు కొండలరావు, రమేష్ ,రంగన్న, వీరారెడ్డి, ఇమ్మడి వెంకన్న ,కొల్లు శ్రీను, ఈదా వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి గాంధీ సేవలు చిరస్మరణీయం



**శాలిగౌరారం, విశాల భారతి:** గాంధీ జయంతి పురస్క రించుకుని లైన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో సంజన న్యూట్రిషన్ దగ్గర గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. దేశానికి గాంధీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, ట్రెజర్ గుండ్ల రామ్మూర్తి,చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ప్రతినిధులు బట్ట వీరబాబు, రామడుగు వెంకట్రామ శర్మ, దామెర్ల శ్రీనివాస్,గుండు శంకర్, గుండు పరమేష్ సంజన న్యూట్రిషన్ ఫుడ్ ఇంచార్జ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





## గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి

- గాంధీజీ విగ్రహాలకు చిట్యాల మండలంలో ఘనంగా నివాళి

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలో ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అహింసా మార్గంతోనే స్వాతంత్రం తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని ఆయన అడుగుజాడల్లో నేటి యువతరం నడవాలని, మాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద కాపర్తి గ్రామం లోని మహాత్మా గాంధీ గుడిలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం,నాయకులు ఉమ శంకర్, బోడ స్వామి,మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గుండ్రాంపల్లి గ్రామంలో..**

గుండ్రాంపల్లి గ్రామంలో సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్ప నరసింహ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పద్మ కుమారస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ నాయకుల డిమాండ్

**మణుగూరు, విశాల భారతి :**మణుగూరు మండలంలోని వాగు మల్లారం గ్రామంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సిపిఐ బృందం సోమవారం పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు మల్లారం గ్రామంలో చాలా ఎత్తు తక్కువలో నీరున్నచోట డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా అవి అర్హులైనటువంటి వారికి అందించడంలో పూర్తిగా అధికారులు విఫలం చెందారని, వర్షాలు పడితే డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో నీరునిలిచి ఉంటుందని ముందస్తు ప్రణాళిక లేకుండా ఇష్టానుసారంగా డబ్బులు వెచ్చించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారని రోడ్డు లేదు విద్యుత్ దీపాలు లేవు అందరూ గోళంగా ఉందని వారి ఆరోపించారు. రామనుజవరం ప్రాంతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా అవి కూడా నిరుపయోగంగా ఉన్నాయని అర్హులైనటువంటి వారికి అందించడంలో విఫలం అయ్యారని వారు ఆరోపించారు. నిర్మాణ ప్రమాణాలు లేకుండా ఇష్టానుసారంగా నిర్మించి కనీసం అవి అందుబాటులోకి తేకుండా ,ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న పాలకులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇకనైనా సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించి అర్హులైనటువంటి వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ కనితి సత్యానారాయణ రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో ఘనంగా గాంధీ జయంతి

**మణుగూరు, విశాల భారతి :**మణుగూరు మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో ముఖ్య అతిధులుగా టీపీసీసీ మెంబర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్, పినపాక నియోజక వర్గం కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అహింసా అనే నినాదంతో బ్రిటిష్ వారిని భారత దేశం నుంచి వెళ్లగొట్టి మనకు స్వాతంత్ర్యం తీసుకువచ్చింది మహాత్మా గాంధీ అని కొనియాడారు. భారత జాతిపిత మహాత్మగాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్ లోని పోర్బందర్ లో జన్మించారు. 20వ శతాబ్దంలో మానవాళిని గాంధీ అంతగా ప్రభావితం చేసిన మరో నాయకుడు లేడేమో అంటే అతిశయోక్తి కాదు అహింసే ఆయుధంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప యోధుడు గాంధీ అని అన్నారు. నీలిమందు రైతుల తరఫున ఆయన పోరాడారు, ఆ సమయంలోనే ఆయనను మహాత్మా అని సంబోధించేవారు, స్వాతంత్ర పోరాటానికి ముందే మహిళల హక్కుల కోసం పోరాడారు, అంటరానితనం మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారిని సమానంగా చూడాలని ఆయన పిలుపునిచ్చారు, గాంధీజీ భవద్గీతలో నిష్ణాతుడు, శాంతి, అహింస ఆయన సిద్ధాంతాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, ఐఎన్టీయుసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్, బీసీసెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ లతీఫ్, ఐఎన్టీయుసీ సెక్రెటరీ నారాయణ,యువజన నాయకులు వజ్జ మహేష్, కొమ్ము నాగేంద్ర, కలబోయిన నాగరాజు,చింటు, బోలే,మురళీ, తదితరులు పాల్గొన్నారు.




## మహాత్ముడి ఆశయాలను సాదిద్ధాం

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- గాంధీజీ గుడిలో ఘనంగా నివాళి

**చిట్యాల, విశాలభారతి:**మహాత్ముని ఆశయాలని సాధించినప్పుడే అయనికి మనమిచ్చే ఘనమైన నివాళి అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గాంధీ టెంపుల్ లో జరిగిన జయంతి వేడుకలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ వినూత్న మైన మార్గాన్ని ఎంచుకున్నారని సత్యం, అహింస అనే వాటిని ఆయుధాలుగా మలచుకొని ఆంగ్లేయులపై పోరాటం కొనసాగించి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టాడన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో గాంధీజీ పోరాటానికి గాను మహాత్మ, జాతిపిత,బాపూజీ వంటి బిరుదులతో గౌరవించారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీ ట్రస్ట్ తరుపున జోగినిపల్లి శ్రీనివాస్ రావు, పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి, వజ్రాల రామలింగచారీలకు జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గుడి నిర్వాహకులు, మాజీ ఐ ఆర్ యస్ భూపాల్ రెడ్డి, ఆయన సతీమణి సీతా, మేనేజింగ్ ట్రస్టీ శ్రీపాల్ రెడ్డి ,వి. కృష్ణా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతు, పందిరి గీత రమేష్, బుస్సా శ్రీనివాస్, రంగా వెంకన్న, ప్రొద్దుటూరు శీను, షీలా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ లీడర్ల ముందస్తు అరెస్ట్



**చిట్యాల, విశాలభారతి;**అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన పథకం, రాష్ట్ర వ్యాప్త సమ్మెలు జరుగుతున్న సందర్భంగా జిల్లాలో మంత్రులు పర్యటన చేస్తున్న ప్రతిసారి అర్ధరాత్రి పూట పోలీస్ లు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. సమస్యలు పరిష్కరించా లని ఆయా రంగాల కార్మికులు సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్లను పరిష్కారం చేసి సమ్మెను విరమించే దిశగా ప్రయత్నం చేయకుండా సమ్మె చేస్తున్న కార్మికులను వారికి అండగా నిలబడ్డ నాయకులను అక్రమ అరెస్టులను చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పోలీసు అరెస్టులతో లాఠీ చార్జీలతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.




## వారసత్వ ఉద్యమాన్ని కొనసాగించిన విజయ్‌కుమార్

**కోదాడ, విశాల భారతి:**ఆంధ్ర సరిహద్దు తెలంగాణ ముఖద్వారంలో మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించడానికి 'వక్క వంతుల విజయ్ కుమార్' చేసిన కృషి చిరస్మరణీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున అధ్యక్షతన ఏర్పాటు చేసిన వక్క వంతుల విజయకుమార్ సంతాప సభలో ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జూలూరు గౌరీ శంకర్, డేవిడ్ కుమార్ మాట్లాడుతూ మునగాల పరగణాలో గల కొక్కిరేణి, వెలిదండ గ్రామంలో జన్మించి గ్రామం నుండి కుటుంబం నుండి ఉద్యమ స్ఫూర్తిని బాల్యం నుండే పునికిపుచ్చుకున్న విజయ్ కుమార్ కడవరకు కొనసాగించారన్నారు. కోదాడలో జై తెలంగాణ అంటూ తెలంగాణ వాదాన్ని ఒక్కడే భుజాన వేసుకుని అనేక ఆందోళనలో పాల్గొని తెలంగాణ వచ్చేవరకు పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థి ఉద్యమాలకు కేంద్ర బిందు వైన కేఆర్ఆర్ కళాశాలలో ఉన్నత విద్యలు చదువుతూ విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు నాయకునిగా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేసిన పోరాట యోధుడు విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో సాగర్ వరకు చేపట్టిన పాదయాత్రలో భాగస్వామి అయినటువంటి తెలంగాణ ఉద్యమకారుడుగా పేరుగాంచిన వ్యక్తి విజయ్ కుమార్ అన్నారు. మరో తెలంగాణ ఉద్యమకారులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి క్లాస్మేట్ గా ఉండి విప్లవ విద్యార్థి ఉద్యమాలతో పాటు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించాడని విజయ్ కుమార్ పోరాట స్ఫూర్తిని పలువురు స్మరించారు. న్యాయవాద విద్య పూర్తి చేసి న్యాయవాద వృత్తి చేపట్టి కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేసి కోదాడ కోర్టు అభివృద్ధితో పాటు న్యాయవాదల సమస్యలపై పోరాడిన వ్యక్తి విజయ్ కుమార్ అని న్యాయవాదులు పేర్కొన్నారు. విజయ్ కుమార్ మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. విజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కూతురు వర్ష, కుమారుడు తరుణ్, కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, దొడ్డ నారాయణరావు, ములకలపల్లి రాములు, దొడ్డ వెంకటయ్య, హై కోర్టు న్యాయవాది నాగిరెడ్డి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, పగడాల రామచంద్ర రెడ్డి, రాయపూడి చిన్ని, గంధం బంగారు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, చందు నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్, కనగాల వెంకటరామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మట్ట రెడ్డి, దరవత్ రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి పూర్తి మద్దతు

**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలో సోమవారం మున్నూరు కాపు ఐలిపంథా దాదాపు 50 కుటుంబాలు వచ్చే ఎన్నికలలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. జీవన్ రెడ్డిని మంత్రిగా చూడడమే తమ లక్ష్యం అని పంత సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చర్ల సాయమ్మ గంగారం, ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, వైస్ ఎంపీపీ గుజ్జ దేవేందర్, జడ్పిటిసి ఎర్రం యమున ముత్యం ,జిల్లా మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, కేజీ సురేష్, గాధరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# ఆగిర్యాల గ్రామంలో ఎన్ఐఏ సోదాలు



**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలపరిధిలోని ఆగిర్యాల గ్రామంలో సోమవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఎన్ఐఏ సోదాలు నిర్వహించారు. ఆగిర్యాల గ్రామానికి చెందిన గుమ్మడి రామచందర్ అనే వ్యక్తి ఇంటిని స్వాధీనం చేసుకొని ఇంటిలో సోదాలు నిర్వహించారు. అతనిని ఎన్ఐఏ అధికారులు దాదాపు నాలుగు గంటల పాటు ప్రశ్నించి గుమ్మడి రామచందర్ సెల్ ఫోన్ పాటు అరుణ తార మాసపత్రిక, శబ్దం పత్రిక, ప్రజా కళామండలికి సంబంధించిన లెటర్ ప్యాడ్ ను అధికారులు సీజ్ చేశారు.గతంలో ప్రజాకలం మహబూబ్ నగర్ సంఘంలో కార్యదర్శిగా పనిచేసేవాణ్ణి అని గత సంవత్సరం నుండి పనిచేయడం లేదని ఇంటి వద్దనే వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నట్లు రామచందర్ తెలిపారు. 8తారీకు గచ్చిబౌలిలోని ఎన్ఐఏ కార్యాలయంకు రావాలని చెప్పినట్లు ఆయన వివరించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజాసంఘాల గొంతునొక్కేందుకే తెలుగు రాష్ట్రాలలో ఇలాంటి సోదాలు చేపట్టారని రామచందర్ అన్నారు.



# గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కాంక్షకు అనుగుణంగా కేసిఆర్ పాలన

**బాల్కొండ, విశాల భారతి:** మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండల కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశ ప్రజల స్వేచ్ఛా వాయువుల కోసం చేసిన అలుపెరగని పోరాటం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని అన్నారు. అహింసా మార్గంలో దేన్నైనా జయించవచ్చు అని నిరూపించారని కొనియాడారు. గాంధేయ మార్గంలోనే సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కాంక్షకు అనుగుణంగా తెలంగాణలో సీఎం కేసిఆర్ పాలన సాగుతోందని, మహాత్ముడి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పల్లెలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,ఆర్డీవో వినోద్ కుమార్, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తగిలి చిన్నారి మృతి

- నిర్వాహకుల నిర్లక్షమే చిన్నారి మృతికి కారణమా?




**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట్ మండల కేంద్రంలోని ఎన్ మర్ట్ సూపర్ మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యం వలన సోమవారం నవీపెట్ గ్రామానికి చెందిన గూడూరు రిషిత (4) కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల ప్రకారం ఎన్ మార్ట్ షాపింగ్ మాల్ లో నిత్యవసర సరుకులు కొనడానికి తన తండ్రితో పాటు వెళ్లిన రిషిత అక్కడే ఉన్న ఫ్రిజ్ డోర్ ను చాక్లెట్ల కోసం తీయగానే కరెంటు షాక్ తగిలి స్పృహ తప్పి పోయింది. వెంటనే తండ్రి గమనించి చిన్నారిని నిజామాబాద్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. చిన్నారి మృతి చెందడంతోకుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నారి మృతికి కారణమైన ఎన్ మార్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏన్ మార్ట్ ముందు చిన్నారి మృతదేహంతో బంధువులు రాస్తారోకో నిర్వహించారు.

# గవర్నర్ ను కలిసిన గోలి



**ఆమనగల్లు, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఆనంద్, భారతి, భూక్యా జ్యోతి, సెక్రెటరీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని పసుపు బోర్డు ప్రకటన ఎన్నికల్లో లబ్ధి కోసమే

- పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటే పార్లమెంట్ లో చట్ట సవరణ చేయాలి
- పసుపు బోర్డు పేరుతో రైతులను ఇంకా ఎన్ని సార్లు మోసం చేయాలని చూస్తారు

**బాల్కొండ, విశాల భారతి:** ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసిన బీజేపీ మళ్ళీ పసుపు బోర్డు అని రైతులకు మోసపు మాటలు చెప్పడం దుర్మార్గమని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలో సుమారు 21 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ ప్రధానమంత్రి చేసిన పసుపు బోర్డు ప్రకటన కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమేనని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటే పార్లమెంట్ లో చట్ట సవరణ చేయాలనీ, బిజెపికి నిజంగా రైతుల మీద ప్రేమ, చిత్తశుద్ధి ఉండి ఉంటే మొన్నటి ప్రత్యేక సమావేశాల్లో ఎందుకు పసుపు బోర్డు కోసం బిల్లు పెట్టలేదని ప్రశ్నించారు. 1986 పార్లమెంట్ ద్వారా చట్టమైన స్పైస్ బోర్డులో భాగంగా ఉన్న పసుపుకు బోర్డు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేక చట్టం చేయాలని ప్రధాని మోడీకి తెల్వదా అని నిలదీశారు. సీఎం కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని తెలిపారు. అన్ని రకాల సంక్షేమ పథకాలతో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నయని అన్నారు. అనంతరం రైతు నాయకుడు కోటపాటి నర్సింహా నాయుడు మాట్లాడుతూ పసుపు బోర్డు హామీ పుర్తిగా ఎన్నికల కోసమే అని అన్నారు. రైతులంతా ఢిల్లీలో ధర్నా చేసి పసుపు బోర్డు కోసం అడిగితే నాడు సాధ్యం కాదని ఇదే బీజేపీ నేతలు అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజారాం యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 14వ రోజుకి చేరిన వంట కార్మికుల నిరసన సమ్మె

**సైదాపూర్, విశాల భారతి:**తమ సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం నిరసన సమ్మె నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 14వ రోజు మండల విద్యాధికారి కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి సమ్మెకు దిగారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిన జీవో నెం.118 ప్రకారం ఏరియర్స్‌తో సహా పెంచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. కోడిగుడ్డుకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని, గ్యాస్‌కు సబ్సిడీ ఇస్తూ మెనూ ఛార్జీలు పెంచాలని అన్నారు. గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ కాటన్ బట్టల యూనిఫారం ఇస్తూ, సామాజిక భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు, ప్రమాద భీమా రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.




# గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించిన ఎస్సై, సర్పంచ్

**సైదాపూర్, విశాల భారతి:**మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వెన్కేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గాంధీజీ విగ్రహానికి ఎస్సై జన్ను ఆరోగ్యం, సర్పంచ్ కొండ గణేష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ వినూత్నమైన మార్గాన్ని ఎంచుకున్నారని సత్యం, అహింస అనే వాటిని ఆయుధాలుగా మలచుకొని ఆంగ్లేయులపై పోరాటం కొనసాగించారన్నారు. తద్వారా భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారన్నారు. సర్పంచ్ కొండ గణేష్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో గాంధీజీ పోరాటానికి గాను పలువురు నాయకులు మహాత్మ, జాతిపిత, బాపూజీ వంటి బిరుదులతో గౌరవించారన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జక్కి తిరుమల, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏఎన్ఎం హైమావతి, కారోబార్ గడ్డం రమేష్, శ్రీనివాస్, సమతా, స్వరూప లక్ష్మి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఆశ కార్యకర్తలు

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు గత ఎనిమిది రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం తమ సమస్యలు తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ.. నెలసరి వేతనం 18 వేల రూపాయల జీతం పెంచుతూ, పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పిట్ల స్వప్న, నిరీక్షణ, కల్యాణి, సుజాత, లావణ్య, సావిత్రి ,రమ,సత్య గంగు,లక్ష్మి,లావణ్య,మమత,సుకన్య,కృష్ణవేణి, సుమలత,రూపకల, కవిత,జమున, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ప్రజాప్రతినిధులు మహాత్మా గాంధీ 154వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆర్మూర్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మున్నాభాయ్, కౌన్సిలర్ ఎస్ఆర్ సుజాత రమేష్, ఈశ్వరి రంగన్న , చక్రు హనుమాన్లు, జంబి హనుమాన్ చైర్మన్ గురుత దేవేందర్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు పండిత్ ప్రేమ్ పాల్గొన్నారు



# సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి

**మనగల్లు, విశాల భారతి:**జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సర్పంచ్ తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామపంచాయతీలో చేపడుతున్న పనులు లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేస్తూ ఆరోగ్యకరమైనటువంటి గ్రామంగా తీర్చిదిద్దడంలో పాలకవర్గం, సిబ్బంది భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా కలిసి రావాలని, గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, కోఅప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,వార్డు సభ్యులు బిక్షపతి, గణేష్, గురిగల్ల జంగమ్మ రామచంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికి ఆదర్శం

- ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్

**ఆమనగల్లు, విశాల భారతి:**జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమనీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి నిర్మలశ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యావత్ భారతావని అంతా గాంధీజీ శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని, కోట్లాది మంది జనాలు ఆయన వెంట నిలిచారనీ అన్నారు. ఆ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అహింస, సత్యం మార్గాన్ని ఆచరించారనీ స్వాతంత్ర ఉద్యమాన్ని ముందు ఉండి నడిపారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటి సర్పంచ్ లలిత జ్యోతయ్య, కో ఆప్షన్ ఇమ్రాన్, ఎంపిఓ రఘు, ఎ పిఓ కృష్ణయ్య, సూపరిండెంట్ శ్యాం సుందర్, వార్డ్ నంబర్లు, నాయకులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 'టైగర్ నాగేశ్వరరావు' నుంచి రేణు దేశాయ్ ఫస్ట్ లుక్



మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు' అక్టోబర్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది. గ్రిప్పింగ్ టీజర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తుంది. తాజాగా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న రేణు దేశాయ్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో హేమలత లవణం అనే స్ఫూర్తిదాయకమైన పాత్రలో కనిపించబోతున్నారు రేణు దేశాయ్. ఓ పసిబిడ్డని పట్టుకున్నట్లు కనిపిస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా వుంది. అక్టోబర్ 3న ఈ చిత్రం ట్రైలర్‌ని రిలీజ్ చేయనున్నారు మేకర్స్. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలకు చార్ట్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ ఈ చిత్రంలో హీరోయిన్స్.

# చీర కట్టులో శ్రీవల్లి

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమాలతో కంటే కూడా ఎక్కువగా రష్మిక సోషల్ మీడియాలో తన ప్రేమ విషయం మరియు హాట్ ఫోటో షూట్స్ కారణంగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా రష్మిక మందన్నా వెండి తెరపై చూపించే అందాల కంటే సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఎక్కువ చేస్తుంది. స్కిన్ షో చేసినా, చీర కట్టులో కనిపించినా కూడా రష్మిక ఫోటోలు వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా ఈ అమ్మడు దుబాయ్ లో సందడి చేసింది. అక్కడ చీర కట్టు లో అది కూడా నిండైన చీర కట్టులో కనిపించి కన్నుల విందు చేసింది. శ్రీవల్లి ని ఇలా నిండైన చీర కట్టులో చూడటం కన్నుల విందుగా ఉంది అంటూ ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఎప్పుడూ స్కిన్ షో చేస్తూ, క్లీ వేజ్ షో చేస్తూ ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం కాకుండా అప్పుడప్పుడు ఇలాంటి డీసెంట్ చీర కట్టు ఫోటోల్లో కూడా కనిపిస్తే బాగుంటుందని రష్మిక ఫ్యాన్స్ ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. అందాల ఆరబోత ఫోటోల కంటే కూడా రష్మిక చీర కట్టు లో మరింత సెక్సీగా కనిపిస్తుంది అని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే పుష్ప 2 సినిమా తో మరోసారి శ్రీవల్లిగా అలరించేందుకు రెడీ అవుతోంది. వచ్చే ఏడాది ఆగస్టు లో పుష్ప 2 సినిమా రాబోతుంది. మరో వైపు నితిన్ హీరోగా రూపొందుతున్న సినిమా లో ఈ అమ్మడు నటిస్తోంది. ఇక బాలీవుడ్ మూవీ యానిమల్ పై ఈ అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది. ఇటీవలే ఆ సినిమా నుంచి వచ్చిన లుక్ కి మంచి రెస్పాన్స్ దక్కింది. మొత్తానికి రష్మకి మందన్నా సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నా కూడా ఇలాంటి ఫోటో షూట్స్ తో తన ఫాలోవర్స్ కి కన్నుల విందు చేస్తూనే ఉంది.



# అక్టోబర్ 13న యూనివర్సిటీ

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ.ఈ చిత్రం అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ నారాయణ మూర్తి, కెమెరా మెన్ బాబూరావు దాస్, ఎడిటర్ మాలిక్, సింగర్, లిరిసిస్ట్ విజయ్ పాల్గొన్నారు. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ: ఈ సినిమాలో 6 పాటలు ఉన్నాయి. కీర్తిశేషులు స్వర్గీయ గద్దర్ గారు , జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ, మోటపలుకుల రమేష్, ములుగు విజయ్ గొప్పగా రాశారు.యూనివర్సిటీ లలో పేపరు లీకేజీలు గ్రూపు 12 లాంటి ఉద్యోగ ప్రశ్న పత్రాల్లోనూ పేపరులీకేజీలు... ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి ? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి ? లంబకోణాలు నేర్పిన వాళ్ళే కుంభకోణాలు జేస్తూ ఉంటుంటే రెక్కలు తెగిన జ్ఞాన పావురాలు విలవిల కొట్టుకుంటూ ఊపిరాడక నెల రాలుతుంటే కన్న తల్లితండ్రులు ఏమై పోవాలి. వాళ్లకు పాఠాలు బోధించిన గురువులు ఏమి కావాలి. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా నాగాసాకి హీరోషిమా ల మీద వేసిన ఆటంబాంబులు కంటే హైడ్రోజెన్ బాంబులు కంటే టొర్నాడోటార్పిడో ల కంటే సునామీ ల కంటే చాలా ప్రమాదకరమైనది కాపీయింగ్. చూసి రాసిన వాడు డాక్టర్ అయితే పేషేంట్ బ్రతుకుతాడా?? సచిన్ టెండూల్కర్ సెంచరీ చేస్తే అది కాదు మళ్ళీ సెంచరీ చెయ్యండి అంటే చేయగలరా ? ఇంజినీర్ అయితే బ్రిడ్జి నిలబడుతుందా కూలి పోతుంది. విద్యావ్యవస్థ చిన్నా భిన్నం అయితే మొత్తం వ్యవస్థే చిన్నాభిన్నం అవుతుంది. సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ గారూ దయచేసి ఇవ్వండి సార్. సింగరేణి సంస్థను కూడా ప్రవేటికరణ చెయ్యాలి అనుకుంటున్నారు. ప్రభుత్వరంగ సంస్థ లు మొత్తం ప్రవేటికరణ చేసుకొంటూ పోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి. విద్యార్థులు జాతి సంపద. వాళ్ళను రక్షించుకోవాల్సిన బాధ్యత సమాజం మీద ఉంది.ప్రభుత్వాల మీద ఉంది.మన అందరి మీద ఉంది అని చెప్పే చిత్రమే "యూనివర్సిటీ" అని అన్నారు.





# పెదకాపు1' ని ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు


ప్రెస్ మీట్ లో చిత్ర యూనిట్

యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వచ్చిన న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు-1'. 'అఖండ' బ్లాక్‌బస్టర్ తర్వాత ద్వారకా క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 29న విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల మాట్లాడుతూ.. ప్రేక్షకులకి ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించాలని యూనిట్ అంతా చాలా కష్టపడి పని చేశాం. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా బావుందని చెప్పడం ఆనందాన్ని ఇచ్చింది. సినిమాని చూసి ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఇంకా బాగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను" నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. 'పెదకాపు-1' చిత్రాన్ని ఇప్పటివరకూ ఆదరించిన, ముందుముందు ఆదరించినబోయే ప్రేక్షకులకు ధన్యవాదాలు. 'పెదకాపు' చిత్రం కోసం పనిచేసిన యూనిట్ అందరి పనితనం గురించి ప్రత్యేకంగా ప్రసంశలు రావడం ఆనందంగా వుంది. విరాట్ కర్ణ ఈ సినిమాతో హీరోగా పరిచయం అయ్యారు. టీజర్ ట్రైలర్ లో విరాట్ మొదటి సినిమా హీరోలా లేడని, అనుభవం వున్న నటుడిలా చేశాడని అన్నారు. పూర్తి సినిమా చూసిన తర్వాత ఓ కొత్త హీరో చేశాడని కాకుండా ఈ సినిమాతో ఇండస్ట్రీకి కొత్త హీరో వచ్చాడని యునానిమస్ గా అందరూ యాక్సెప్ట్ చేయడం ఆనందాన్ని ఇచ్చింది. చోటా గారు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ప్రేక్షకుల మనసుని కదిలిస్తే గొప్ప సినిమా అవుతుందని నమ్ముతున్నాను. అలా ఈ పెదకాపు సినిమా ప్రేక్షకుల మనసుని కదలించింది. ఇందులో ఇంట్రడక్షన్ సీన్ వేరే లెవల్ అని ప్రేక్షకులు చెబుతున్నారు. అలాగే ఇంటర్వెల్ బాంగ్ ముందు వచ్చే సన్నివేశాలు, యాక్షన్ సీన్స్, క్లైమాక్స్ ..ఈ మధ్య కాలంలో ఇంత మంచి ఎపిసోడ్స్ చూడలేదని ప్రేక్షకులు చెబుతున్నారు. పెదకాపు కంటెంట్ ఆడియన్స్ ని కస్మరైజ్ చేయడం ఆనందంగా వుంది. సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు, ముందుముందు ఆదరించబోతున్న ప్రేక్షకులకు మరోసారి ధన్యవాదాలు' తెలిపారు.



# రవితేజ గారి కెరీర్ లో 'టైగర్ నాగేశ్వరరావు' ఒక మైలు రాయి

: ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్



మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్. గ్రిప్పింగ్ టీజర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ ఇప్పటికే నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తుంది. అక్టోబర్ 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో 'టైగర్ నాగేశ్వరరావు' విశేషాలని పంచుకున్నారు. మేము స్టువర్ట్ పురం ప్రాంతంలోనే పుట్టి పెరిగాం. 'టైగర్ నాగేశ్వరరావు' గురించి చిన్నప్పుడు వూర్లో కథలు కథలుగా విన్నాం. ఆ రకంగా ఈ కథ మాకు కొంచెం దగ్గరగా కనెక్ట్ అయింది. రవితేజ గారు కూడా ఈ క్యారెక్టర్ చాలా బాగా యాప్ట్ అయ్యారు. అన్నీ కథకు బాగా కుదిరాయి. టైగర్ నాగేశ్వరరావు యాక్షన్ ని రియలిస్టిక్ గా కంపోజ్ చేశాం. మేము ఒక ఫైట్ తీసినప్పుడు రోఫ్ కడతాం, బోలెడు ఏర్పాట్లు చేస్తాం. అలాంటిది టైగర్ నాగేశ్వరరావు ఏ సాయం లేకుండా అంత ఎత్తు జైలు గోడలు ఎలా ఎక్కగలిగారు, ఎక్కడి నుంచి ఆ ఎనర్జీ వచ్చి వుంటుందనేది నిజంగా ఆశ్చర్యకరం. ఒక దొంగ ఇంత పాపులర్ అయ్యారంటే దాని వెనుక నేచర్ సపోర్ట్, ఏదో ఒక ప్రత్యేకత వుంటుంది. అసలు 'టైగర్ నాగేశ్వరరావు' ఎవరు ? అని ఒక ప్రధాన మంత్రి దగ్గర కూడా గుర్తింపు పొందడం మాములు విషయం కాదు. ఇందులో యాక్షన్ ని చాలా రియలిస్టిక్ గా కంపోజ్ చేశాం. ఆయన నివసించిన చీరాల ప్రాంతంలో జీడి తోటల్లో నే కొన్ని యాక్షన్ సీన్స్ కంపోజ్ చేశాం. రవితేజ గారితో ఎన్నో చిత్రాలు పని చేశాం. 'టైగర్ నాగేశ్వరరావు' మాత్రం మాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఇందులో ప్రతి యాక్షన్ ఎపిసోడ్ ని ప్రేక్షకులు రియల్ గా ఫీలౌతారు. రవితేజ గారు చాలా కష్టపడ్డారు. రవితేజ గారి బాడీ లాంగ్వేజ్ 'టైగర్ నాగేశ్వరరావు' పాత్రకు పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. రవితేజ గారి ఫిట్నెస్ అద్భుతంగా వుంటుంది. ఇందులో మరింత ఎనర్జిటిక్ అండ్ యంగ్ గా కనిపిస్తారు. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. రవితేజ గారికి ఈ సినిమా ఒక మైలు రాయి అవుతుందనే నమ్మకం వుంది. వంశీ మాకు చిన్నప్పటినుంచి తెలుసు. చెన్నైలో చదువుకున్నాడు. ఈ సినిమా కోసం మూడేళ్ళ పాటు లోతుగా పరిశోధన చేశాడు. స్థానిక ప్రాంతాల్లో తిరిగి ఎన్నో ఆయన గురించి ఎన్నో విషయాలు సంగ్రహించాడు. అద్భుతమైన కథని తయారు చేసి చాలా గొప్పగా ప్రజెంట్ చేశారు. ఈ సినిమాతో వంశీకి చాలా మంచి పేరువస్తుంది. అభిషేక్ అగర్వాల్ గారు ఇందులో ఫైట్స్ చూసి చాలా ఆనందపడ్డారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని భారీ బడ్జెట్ తో నిర్మించారు. అప్పటి పరిస్థితులకు తగట్టు చాలా అద్భుతమైన నేటివిటీని ఇందులో చూపించడం జరిగింది. లోకేషన్స్ అన్నీ చాలా బావుంటాయి. ఇందులో అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వుంటాయి.

# ఇది ఆకర్షణీయమైన లవ్ థీమ్

అక్టోబర్ 6న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మచ్ అవైటెడ్ మూవీ 'రూల్స్ రంజన్'లో నటి నేహా శెట్టి, సనా అనే పాత్రను పోషించారు. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. సుప్రసిద్ధ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్'. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సినిమా విడుదల నేపథ్యంలో సోమవారం విలేఖర్లతో ముచ్చటించిన నేహా చిత్రానికి సంబంధించిన పలు విశేషాలను పంచుకున్నారు. నా మొదటి సినిమా మెహబూబా విజయం సాధించలేదు. ఆ తర్వాత నేను యాక్టింగ్ కోర్స్ కోసం న్యూయార్క్ వెళ్లాను. నేను ఎన్నో ఆశలతో మళ్ళీ ఇండియాకి తిరిగి వచ్చాను. కానీ కోవిడ్ లాక్‌డౌన్ కారణంగా మరికొంత కాలం వేచి ఉండాల్సి వచ్చింది. అప్పడే నాకు డీజే టిల్లులో రాధిక క్యారెక్టర్ ఆఫర్ వచ్చింది. సినిమా థియేటర్లలో విడుదలయ్యాక, ప్రేక్షకులు వెంటనే ఆ పాత్రతో కనెక్ట్ అయ్యారు. ప్రేక్షకులు ఆదరించిన తీరు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. రూల్స్ రంజన్‌లో నేను సన పాత్ర పోషించాను. డీజే టిల్లులో రాధికలాగా సనాది స్వార్థపూరిత పాత్ర కాదు. ఆమె తిరుపతికి చెందిన సంతోషకరమైన అమ్మాయి. ఆమె సాహసోపేతమైనది , ప్రపంచాన్ని అన్వేషించాలని కోరుకుంటుంది. పాత్ర పరంగా సన గ్లామర్‌గా ఉంటుంది. అందమైన, బబ్లీ మరియు పక్కింటి అమ్మాయి తరహా పాత్ర. దర్శకుడు రత్నం కృష్ణ ఏ సమయంలోనైనా తన నియమాలకు కట్టుబడి ఉంటారు. పర్ఫెక్ట్ గా, ఫోకస్డ్ గా ఉంటారు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబంలో పుట్టడమే అందుకు కారణం. ఆయన ఏమి చేయాలి అనేది ఆయనకు స్పష్టమైన ఆలోచన ఉంటుంది. రూల్స్ రంజన్ కథ భిన్నంగా ఉంటుంది. అందులో సంఘర్షణ ఉంది. కామెడీ ఉంది. ఇది రొటీన్ అబ్బాయి-అమ్మాయిల కథ కాదు. ఇది ఆకర్షణీయమైన లవ్ థీమ్‌ను కలిగి ఉంది. దానిని విభిన్నంగా మలిచారు. నా గత చిత్రాల మాదిరిగానే ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరిస్తారని నేను నమ్ముతున్నాను. నటుడిగా కిరణ్ చాలా కూల్. అతను సెట్‌స్‌లో వినయంగా, కామ్ గా ఉంటాడు. నేను మాత్రం పూర్తి వ్యతిరేకం (నవ్వుతూ). కెమెరా ముందు ఫ్రీగా ఉండాలని సెట్స్ లో సరదాగా మాట్లాడిస్తాను. దర్శకుడు, ఇతర నటీనటులతో కూడా అలాగే చేస్తాను. ఇక వెన్నెల కిషోర్ గారు సెట్స్ లో ఉండటం చాలా సరదాగా ఉంటుంది. రూల్స్ రంజన్ నాకు హ్యాట్రిక్ అవుతుందా అని కాస్త భయపడుతున్నాను. కానీ నిస్సందేహంగా చెప్పగలను.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.